# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 266, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -24 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ విడుదల..
## ఈసారి ఎన్ని పోస్టులున్నాయంటే..?




వివరాలు 2లో..

న్యూఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) 2025 నోటిఫికేషన్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఎగ్జామినేషన్ 2025లను తాజాగా విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ కేంద్ర సర్వీసులకు చెందిన దాదాపు 979 సివిల్ సర్వీసెస్ పోస్టులను ఈ ఏడాది భర్తీ చేయనున్నారు. వీటితోపాటు 150 ఐఎఫ్ఎస్ సర్వీస్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటన జారీ చేశారు. కాగా గతేడాది 1,056 సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ప్రకటన జారీ అయిన సంగతి తెలిసిందే. డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన

## ప్రతి ఒక్కరూ నేతాజీ
# అడుగుజాడల్లో నడవాలి

### భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారు

- సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు
- అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలి
- నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, “ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు
- ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలి

### నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!





2లో

న్యూఢిల్లీ : నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు,

*ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు.*

## ఫ్రెండ్ ఫ్రెండే.. బిజినెస్ బిజినెస్సే..
## ఇండియాతోనూ ట్రంప్ ట్రేడ్ వార్ ??



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ఇకపై ఆయన తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని ఇంతే ఆసక్తిగా గమనించాల్సి ఉంటుంది. 2017 నుంచి 2020 వరకూ అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు ట్రంప్. ఆ సమయంలో ఫారిన్ పాలసీలో చాలానే మార్పులు తీసుకొచ్చారు. పైగా%ొ%అసలు ఎవరూ ఊహించని నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు వచ్చేశారు. వెంటనే ఇరాన్ న్యూక్లియర్ డీల్‌ని కూడా పక్కన పెట్టేశారు. ఆ తరవాత నార్త్ కొరియా కిమ్‌కి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇలా తన మార్క్ నిర్ణయాలతో దూసుకెళ్లారు. ఈ మూడేళ్లలో ఇండియాతో మంచి మైత్రి పెంచుకున్నారు. ఎన్నో సవాళ్లున్నప్పటికీ..

## ఢిల్లీ యువతకు ఉపాధిపై హామీనిస్తూ కేజ్రీవాల్



2

- ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తన లక్ష్యమన్న కేజ్రీవాల్
- నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఓ ప్రణాళికను రూపొందిస్తున్నామని వెల్లడి
- పంజాబ్‌లో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

## ఎవరెస్ట్ అధిరోహకులకు షాక్..
## ఫీజు పెంచేసిన నేపాల్ సర్కార్



2

కాఠ్మాండు: ఎవరెస్ట్ శిఖరం ఎక్కే పర్వతారోహకులకు.. నేపాల్ సర్కారు షాక్ ఇచ్చింది. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన ఆ పర్వతాన్ని ఎక్కాలంటే ఇప్పుడు భారీ ఫీజులు చెల్లించాల్సిందే. పర్వతారోహకుల ఫీజును 36 శాతం పెంచేసింది నేపాలీ ప్రభుత్వం. మౌంట నేరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలను ఆ దేశ టూరిజం శాఖ రిలీజ్ చేసింది.

## చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ



2

- చెక్ బౌన్స్ కేసులో ఆర్‌జీవీకి 3 నెలల జైలు శిక్ష విధించిన ముంబయి అంధేరీ కోర్టు
- అలాగే వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్ కూడా జారీ
- ఈ కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందించిన దర్శకుడు
- ఇది తన మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు అని వివరణ

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన...
# తిరుగుప్రయాణమైన చంద్రబాబు

- ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన
- నాలుగు రోజుల పాటు వరుస సమావేశాల, సదస్సులతో బిజీ
- వివిధ దిగ్గజ సంస్థలకు ఆహ్వానం
- దావోస్ లో ఉండనున్న నారా లోకేశ్



అమరావతి : ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు- అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు



- డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు
- నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి
- మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి

### ఐటీ ఇండస్ట్రీలో ఉండాలంటే నిజమైన ప్రతిభ.. అంకితభావం అవసరం.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్



2

హైదరాబాద్: ఐటీ పరిశ్రమలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం చాలా అవసరం.. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించడానికి ఇలాంటివాటితో పనిలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. ఐటీ ఉద్యోగుల మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక అని చెప్పారు. వారే లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయన్నారు. కేటీఆర్ ఐటీ ఎంప్లాయ్ కాబట్టి ఎంప్లాయ్ మైండ్‌సెట్‌తో ఆలోచిస్తాడు. నేను పొలిటీషియన్‌ని, పాలసీ మేకర్‌ని.. నాకు అన్ని తెలవాల్సిన అవసరం లేదంటూ దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'తనను ఓ ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలచుకున్నా.



2

## రేవంత్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత....
### సీతక్క సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భం ఓ వైపు మరోవైపు ముంచుకొస్తున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలకు చేరువ అయేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచి ఈ సభలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర భుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలకు లబ్దిదారులను

## సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం



- పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన సింగపూర్ దౌత్యాధికారులు
- పవన్ తో మర్యాదపూర్వక భేటీ
- ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతంగా దిశగా సమావేశం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమా వేశమ య్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు.

## దావోస్ లో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్...
# రికార్డు స్థాయిలో ఒప్పందాలు!

- 10 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- రాష్ట్రానికి రానున్న పెట్టుబడుల విలువ రూ. 1.32 లక్షల కోట్లు
- గత ఏడాది కంటే మూడు రెట్లు పెరిగిన పెట్టుబడులు
- తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం.. రూ.60,000 కోట్ల పెట్టుబడులతో అతిపెద్ద డేటా సెంటర్!




హైదరాబాద్ : తెలంగాణకు భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా పర్యటనను ముగించారు. రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయింది. మూడు రోజుల దావోస్ పర్యటనలో ఏకంగా రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 10 కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది దావోస్ పర్యటనతో

### యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ విడుదల..
## ఈసారి ఎన్ని పోస్టులున్నాయంటే..?

మొదటి పేజి తరువాయి

అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్- 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉంటే సరిపోతుంది. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్- 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట విభాగాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే అభ్యర్థుల వయసు వయసు 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులకు వయోపరిమితలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 22, 2025వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 11, 2025వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్ధులు రూ.100 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు. ప్రిలిమ్స్, మెయిన్స్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సివిల్ సర్వీసెస్ పోస్టులకు, ఫారెస్టు సర్వీస్‌లకు రెండింటికీ కలిపి ఒకే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఇక మెయిన్స్ పరీక్షలు మాత్రం వేర్వేరుగా వేరే తేదీల్లో నిర్వహిస్తారు.

ప్రిలిమ్స్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఫారెస్ట్ సర్వీస్ పోస్టులకు ప్రిలిమినరీ పరీక్షలో మొత్తం రెండు పేపర్లు ఉం టాయి. ఒక్కో పేపర్‌కు 2 గంటల్లో 200 మార్కులకు నిర్వహిస్తారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరు గుతాయి. రెండు పే పర్లలో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ టైప్ తరహాలో మాత్రమే ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు.

## ఫ్రెండ్ ఫ్రెండే.. బిజినెస్ బిజినెస్సే..
## ఇండియాతోనూ ట్రంప్ ట్రేడ్ వార్ ??

మొదటి పేజి తరువాయి

డిఫెన్స్ నుంచి ట్రేడింగ్ వరకూ అన్ని సెక్టార్‌లలోనూ ఇండియా, అమెరికా బంధం బలపడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ ప్రెసిడెంట్ సీట్‌లోకి వచ్చేశారు. దీన్ని ట్రంప్ 2.0 గా చెబుతున్నారంతా. ఈ హయాంలోనే భారత్, అమెరికా రిలేషన్స్ ఎలా ఉంటాయన్న అనుమానాలతో పాటు..ఇలా ఉండొచ్చేమో అన్న అంచనాలూ మొదలయ్యాయి. అయితే..ఇమిగ్రేషన్ పాలసీ, %ఎ1దీ% వీసాలు, గ్రీన్‌కార్డ్‌లు..వీటన్నింటిపైనా ఇప్పటికే రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కానీ వీటితో పాటు మరో కీలకమైన విషయం ఒకటి ఉంది. అదే టారిఫ్‌లు. ఈ సందర్భంగా డొనాదర్భంగా ల్డ్ ట్రంప్ మొన్నటి స్పీచ్‌లో చేసిన కామెంట్స్‌ని ఇక్కడ ఓసారి గుర్తు చేసుకోవాలి. "విదేశాల పైన టారిఫ్‌లు,ట్యాక్స్‌లు విధిస్తా. అమెరికన్స్‌ని ప్రపంచంలోనే రిచ్‌గా మార్చేస్తా" అని చాలా స్పెషల్‌గా చెప్పారు ట్రంప్. ఇదిగో ఈ స్టేట్‌మెంట్ చుట్టూనే తిరుగుతున్నాయి..చర్చలన్నీ. మరో కీలకమైన విషయం ఏంటంటే..ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మెక్సికోతో పాటు కెనడాపై 25% టారిఫ్‌లు విధించేందుకు సిద్ధమవుతున్నారు ట్రంప్. సో..ట్రంప్ 2.0లో ముందుగా ఆ ప్రభావాన్ని ఎదుర్కొనేది ఈ రెండు దేశాలే.

## ఢిల్లీ యువతకు ఉపాధిపై హామీనిస్తూ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు తమ బృందం ఓ ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. ఈ మేరకు కేజ్రీవాల్ ఓ వీడియోను విడుదల చేశారు.పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రెండేళ్లలో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. మూడు లక్షలకు పైగా ప్రైవేటు రంగ ఉద్యోగాలను కల్పించామన్నారు. ఉపాధిని ఎలా సృష్టించాలో తమకు తెలుసన్నారు. ప్రజల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎవరెస్ట్ అధిరోహకులకు షాక్..
## ఫీజు పెంచేసిన నేపాల్ సర్కార్

మొదటి పేజి తరువాయి

మార్చి నుంచి మే నెల మధ్య ఎవరెస్ట్ పర్వతాన్ని.. దక్షిణ వైపు నుంచి ఎక్కే పర్వతారోహకులకు ఫీజును 11 వేల డాలర్ల నుంచి 15 వేల డాలర్ల(సుమారు రూ.13 లక్షలు)కు పెంచినట్లు టూరిజం బోర్డు డైరెక్టర్ హారతి న్యూపేన్ తెలిపారు. ఇదే పర్వతాన్ని సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యలో ఎక్కేవారికి ఫీజును 5500 డాలర్ల నుంచి 7500 డాలర్లకు పెంచారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య శీతాకాలంతో పాటు జూన్ నుంచి ఆగస్టు మధ్య వానాకాలంలో ఎక్కేవారి ఫీజును 2750 డాలర్ల నుంచి 3750 డాలర్లకు పెంచారు. ఎవరెస్ట్ అధిరోహకుల ఫీజు అంశంపై నేపాల్ కాబినెట్ లో ఆమోదం దక్కింది. కానీ దీనిపై అధికారిక ప్రకటన వెలుబడాల్సి ఉన్నది. 2025, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త ఫీజు అమలులోకి రానున్నది.

## చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ

హైదరాబాద్ : చెక్ బౌన్స్ కేసులో వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. అలాగే ఆర్జీవీపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కూడా జారీ చేసింది. అయితే, ఈ కేసుకు సంబంధించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వర్మ స్పందించారు. "నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. ఇది 7 ఏళ్ల క్రితం నాటి విషయం. ఇది నా మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. దీనిపై నా న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకు మించి నేను ఏమీ చెప్పలేను" అంటూ ఆర్జీవీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా, చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీకి మూడు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం... మూడు నెలల్లోగా ఫిర్యాదుదారుడికి రూ. 3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో మరో 3 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తామని కోర్టు పేర్కొంది. 2018లో మహేష్ చంద్ర అనే వ్యక్తి వేసిన ఈ చెక్ బౌన్స్ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. గత ఏడేళ్లుగా కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయని, వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దాంతో ఆగ్రహించిన ధర్మాసనం ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది.

## పోలవరం ప్రాజెక్టు పనులను
## పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి : ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

## సింగపూర్ కాన్సుల్ జనరల్ తో
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం

మొదటి పేజి తరువాయి



పవన్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ నేతాజీ అడుగుజాడల్లో నడవాలి

మొదటి పేజి తరువాయి






ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

### ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన...
## తిరుగుప్రయాణమైన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను, ఏపీ బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. దావోస్ పర్యటన ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేశ్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్న లోకేశ్.... తిరుగుప్రయాణం అవుతారు..

పర్యటన మొదటి రోజు...

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యూటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

పర్యటన రెండవ రోజు...

పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు.

పర్యటన మూడవ రోజు...

గూగుల్ క్లౌడ్: సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు. పెట్రోనాస్: మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు. పెప్సీకో: ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహూతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. బహ్రెయిన్ ప్రతినిధులు: బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

బిల్‌గేట్స్‌తో భేటీ

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్: ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. సెన్మట్: వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ - స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

డీపీ వరల్డ్: ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.

పర్యటన నాలుగవ రోజు

తిరుగు ప్రయాణం వేళ కూడా చంద్రబాబు వరుస బేటీలు నిర్వహించారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్-చైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టైనర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు.

## ఐటీ ఇండస్ట్రీలో ఉండాలంటే
## నిజమైన ప్రతిభ.. అంకితభావం అవసరం..
## సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్

మొదటి పేజి తరువాయి



ఐటీ పరిశ్రమలో ఉండా లంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకిత భావం చాలా అవసరం. కానీ సంచుల కొద్ది డబ్బు లతో ఎమ్మెల్యే లను కొన డానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించ డానికి ఇవేమీ అవసరం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనో పాధిని పొందు తున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కా చెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలకు, మీ నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, నా ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం.. ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

### దావోస్ లో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్...
## రికార్డు స్థాయిలో ఒప్పందాలు!

మొదటి పేజి తరువాయి

తెలంగాణకు రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏడాది పెట్టుబడులు మూడింతలు పెరగడం గమనార్హం. ఈ ఏడాది రేవంత్ నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం అంచనాలకు మించి సక్సెస్ అయింది. ఈ సాయంత్రం వీరంతా దావోస్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ కు తిరుగుపయనం కానున్నారు. రేపు వీరు హైదరాబాద్ కు చేరుకుంటారు.

తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్న సంస్థలు ఇవే: -

అమెజాన్ వెబ్ సర్వీసెస్: ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లు - రూ. 60 వేల కోట్ల పెట్టుబడులు. జేఎస్ డబ్ల్యూ - ఏఐ డేటా సెంటర్ - రూ. 800 కోట్లు.కంట్రోల్ ఎస్: ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ - రూ. 10 వేల కోట్లు. సన్ పెట్రో కెమికల్స్: సోలార్ ప్రాజెక్టులు, భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు - రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.మేఘా ఇంజినీరింగ్: పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు, వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్ నెస్ రిసార్ట్ - రూ. 15 వేల కోట్లు.స్కైరూట్ ఏరో స్పేస్: ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, టెస్టింగ్ యూనిట్ - రూ. 500 కోట్లు.వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యూనిలీవర్ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నాయి.పెట్టుబడుల సాధనలో దూసుకుపోతోంది తెలంగాణ రాష్ట్రం. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దావోస్ వేదికపై మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, అమెజాన్ వెబ్ సర్వీసెస్ కంపెనీతో రూ.60,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకెతో సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం, భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి తెలంగాణలో 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మూడు డేటా సెంటర్లను అభివృద్ధి చేసిన ఈ సంస్థ, అవి విజయవంతంగా నిర్వహణలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన రూ.60,000 కోట్ల పెట్టుబడి ప్రణాళిక డేటా సెంటర్ల విస్తరణలో మరింత ముందడుగు వేయనుంది. ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు ఈ సదుపాయాలు అవసరాలను తీర్చడంలో మద్దతు అందిస్తాయి. అమెజాన్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించాలని సంస్థ ప్రభుత్వం ముందుపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దీనికి తక్షణమే అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు ఇలాంటి భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు నిదర్శనం. ఈ ఒప్పందం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలుకొలుపుగా మారనుంది" అని తెలిపారు. ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రస్తుతం డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందం తెలంగాణ ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న మద్దతు, సమర్థవంతమైన పాలన విధానాలు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

## రేవంత్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత.... సీతక్క సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఎంపిక చేసేందుకు ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అయితే, పలు చోట్ల నిరసనలు ఎదురయ్యాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిలదీత పరిణామాలతో ఆందోళనలు సైతం జరిగాయి. దీనిపై ప్రభుత్వంలోని కీలక మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. తాజాగా సచివాలయంలో సీతక్క ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, గ్రామసభల్లోని ఆందోళనలపై స్పందించారు. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపిన సీతక్క...పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గతంలో ఎంఎల్ఏలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని, ఫామ్ హౌస్ లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని సీతక్క మండిపడ్డారు. తమ ప్రజా ప్రభుత్వం లో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారని మండిపడ్డ సీతక్క ప్రజా అవసరాలు, ఆర్థిక వనరుల ను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు..అందుకే ఉద్దేశ పూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఈ సందర్బంగా నిరసనలపై సీతక్క క్లారిటీ ఇచ్చారు. మంగళవారం మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని సీతక్క పేర్కొంటూ కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారని సీతక్క పేర్కొన్నారు. బీర్ఎస్ పత్రిక ప్రకారం చూసినా... కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగిందని అంటే 96% గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుంది సీతక్క వివరించారు. ఈ గొడవలు కూడా బీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశ పూర్వకంగా చేశారని సీతక్క మండిపడ్డారు. %యాశ్రీంశీ =ఘుఎ% - నా కొడుకుపై కుట్ర.. టీమ్ ఇండియా క్రికెటర్ తండ్రి సంచలన ఆరోపణలు లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీతక్క భరోసా ఇచ్చారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని ఎ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని, గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామని వివరించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని, ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందని సీతక్క తెలిపారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం బీఆర్ఎస్ కు అలవాటు అని సీతక్క మండిపడ్డారు.

## ఢిల్లీలో ఎన్నికల ప్రచార జోరు.. ప్రధాని మోదీ క్యాంపెయిన్ ఎప్పుడంటే..?

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేలా వడివడిగా అడుగులు వేస్తున్నాయి. ఢిల్లీలో ప్రతి వర్గాన్ని ఆకట్టుకోవడానికి మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే బీజేపీ, ఆప్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం పీక్స్‌కు చేరింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పైచేయి చేసేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. రిపబ్లిక్ డే తర్వాత బీజేపీ ఎన్నికల ప్రచారం మరింత జోరందుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్లు %-% కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు దేశ రాజధానిలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కనీసం మూడు ఎన్నికల సభల్లో పాల్గొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జనవరి 29, 31, ఫిబ్రవరి 2న దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఎన్నికల సభల్లో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 15 ఎన్నికల సభల్లో ప్రసంగిస్తారని తెలుస్తోంది. అటు జేపీ నడ్డా కూడా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పలు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కిస్తారు. ఫిబ్రవరి 10 నాటికి ఎన్నికల ప్రక్రియ ముగించాలని %జజుజ% నిర్ణయించింది. ఢిల్లీలో 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ ప్రకటించింది. ఢిల్లీలో 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. 70 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అత్యధికంగా అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అన్ని పార్టీల నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు.

మూడు పార్టీల మధ్య హోరాహోరీ..:-

నాలుగోసారి విజయం కోసం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే బీజేపీ కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి చెక్ పెట్టి ఢిల్లీలో ఎలాగైనా పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఈసారి ఢిల్లీలో సత్తా చాటాలని కాంగ్రెస్ చూస్తోంది. అయితే ఇండి కూటమిలోని కీలక పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతుగా నిలుస్తుండడంతో ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారాయి. బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ ఉచిత హామీలతో ఓటర్లు ఎవరికి జైకొడుతారనేది తేలాలంటే ఫిబ్రవరి 8 వరకు ఆగాల్సిందే.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం - 24-జనవరి-2025

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవినీతిని అరికట్టాలి
## మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆందోళన



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో అవినీతిని అరికట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో అన్ని వార్డుల్లో నిజమైన నిరుపేదలను కాకుండా అనర్హులను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేశారని గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట లబ్ధి దారులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలను గుర్తించడంలో పాలకపక్షాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఎంతోమంది ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని విస్మరించి అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు. పట్టణంలో 290 ఇండ్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెప్పడం విస్మయానికి గురిచేస్తుందన్నారు. 290 ఇండ్లు పెద్ద పట్టణానికి ఏమాత్రం సరిపోవని 500 ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులో అనర్హులను గుర్తించకుండా అర్హులను మాత్రమే గుర్తించి కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్ ఈసుప్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, శ్యాంసుందర్, రఘు, సౌలు తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా నిలిచిన మార్నింగ్ గ్రౌండ్ వాకింగ్ బ్యాచ్!



నార్పల (జనం రిపోర్టర్ ): నార్పల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఆటోలో ఉన్న బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆటో మరియు ఆటోలో ఉన్న స్టీల్ సామాన్లు పూర్తిగా ఖాళీ బూడిద అయిపోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత బాధితుల యొక్క ఆర్ధనాదాలకు చలించిపోయి మానవీయ కోణంలో బాధితులకు బాసటగా మార్నింగ్ గ్రౌండ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో 21500 రూపాయలు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిచ్చెన మెట్ల సురేష్( రైస్ మిల్), జాఫర్ వలి ( కోళ్ల పేరా చికెన్ సెంటర్ ), బేకరీ శేషు( షేక్షావలి), దిగుమర్రి భయపరెడ్డి, కుళ్లాయప్ప ( మూగేతిమ్మంపల్లి), సయ్యద్ భాష ( జువెలరీ షాప్ ), ఇలియాస్, టింకర్ భాష, సంజీవరెడ్డి, శంకర్ రెడ్డి ( రెడ్డి జ్యువెలర్స్ ) సలీం ఖాన్,తదితరులు పాల్గొన్నారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి మమ్మల్ని ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## నిజాయితీ కి మారు పేరు డీజేఎఫ్...
## జర్నలిస్టులకు చేయూత డీజేఎఫ్...
### డీజేఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి...
### -వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 23. డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల కొరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో భాగంగా, 24 జనవరి 2025 శుక్రవారం రోజున హనుమకొండ లో నిర్వహించే 5వ. రాష్ట్ర జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయాలని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు తమ హక్కుల కొరకు పోరాడే డిజేఎఫ్ తో కలిసి, ఛలో ఓరుగల్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని అన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలను అందించే విధంగా చేస్తున్న పోరాటానికి, ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు తమ బాధ్యతగా, హాజరుకావాలని తెలియజేసారు. డిజెఎఫ్ ప్రతి జిల్లా కమిటీ లోని సభ్యులు, మండల కమిటీలు, జిల్లాలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పకుండా 24 జనవరి 2025 శుక్రవారం రోజున హనుమకొండ లో జరిగే రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల మహాసభకు తప్పకుండా హాజరు కావాలని మానసాని కృష్ణ రెడ్డి కోరారు.

## పథకాల కోసం అర్హులు
### దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి....
## అర్హులైన లబ్దిదారులు ఆందోళన చెందవద్దు
## ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 23. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, నాయకులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 4 పథకాల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక



కోసం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 29వ. డివిజన్ పరిధిలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి , ముస్తఫా, గడ్డం శ్రీనివాస్, గట్ల రమేష్ ,ఇండ్ల ఓదెలు,కాంపెల్లి సతీష్, కుడిదల శివ, మిడిదొడ్డి ప్రవీణ్, కరెంగుల సురేష్, దిగంబర్ సింగ్, బండారి సతీష్, గై రమేష్,అధ్యక్షుడు శనిగరపు హరీష్, చిట్యాల వెంకటేష్, చొప్పదండి ప్రసాద్, కరుణ తో పాటు 29 డివిజన్ కు సంబంధించిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు, అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు.దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.

## నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు భవనాలను పరిశీలించిన సీపీ
### త్వరితగతికన పనులు పూర్తి చేయాలి...
### త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ ల ప్రారంభోత్సవం...
### పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 23. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం జి ఓ ను కూడా విడుదల చేయడం జరిగింది. దానిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు, స్థలాలు గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , పెద్దపల్లి డీసీపీ చేతన, ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ...



పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధం పల్లి లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపదించడం జరిగింది, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం, అదేవిదంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం. ఆర్ వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అట్టి భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ, పునరుద్ధరణ పనులు చేయడం జరుగుతుంది, దానికి సంబందించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం సందర్శించడం జరిగింది అని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి లో నేతాజీ జయంతోత్సవ వేడుకలు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులందరికీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సమరయోధుడని, గొప్ప నాయకుడని, ఆజాద్ హింద్ ఫౌజును స్థాపించాడని, మన భారతదేశ బ్రిటిష్ పరిపాలన ఉక్కు సంకెళ్ల నుండి విముక్తి పొందడం కోసం, స్వేచ్ఛ స్వతంత్రాల కోసం సమరం జరిపిన యోధులలో ముఖ్యుడని, సుభాష్ చంద్రబోస్ ను నేతాజీగా పిలవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు,ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అర్హుల జాబితాను తుది సవరణ చేసి తప్పకుండా అర్హులకు న్యాయం జరిగేలా చూస్తాం.....
### -అంతర్గాం తాసిల్దార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్...



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం:జనవరి 23 పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను గ్రామసభ నిర్వహించి, ప్రజల మధ్యలో దరఖాస్తుల జాబితాను చదివి వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాన్ తాసిల్దార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమూ రవీందర్ పటేల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారి జాబితాను ఈ గ్రామసభలో ప్రజల మధ్యల చదివి వినిపించడం జరిగింది. అలాగే దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో కొంతమంది వ్యక్తుల పేర్లు రావడం, కొంతమందిని రాకపోవడం వలన ప్రజలు బాధాకరంగా ఉందని, కొంతమంది వ్యక్తులు



అనర్హులైనటువంటి వారి పేర్లు జాబితాలో వచ్చాయని, అర్హులైన వారి పేర్లు జాబితాలో రాలేదని తెలపడం జరిగింది. కావున ప్రజలు ఎవరు కూడా అర్హులైనటువంటి వారు అధైర్య పడవద్దని, మళ్లీ మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శుల చేత సర్వే చేపట్టి నాలుగు పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసి, తుది జాబితాను మండల ప్రజా పరిషత్ అధికా, మండల ప్రజా పాలన అధికారి వారిద్వారా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానాని, అలాగే మురు మూరు గ్రామపంచాయతీలో ఊరిలో ఉన్నటువంటి సమస్యలను గతంలో మండల రెవెన్యూ అధికారికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని, కావున ఇప్పుడు ఉన్నటువంటి మండల రెవెన్యూ అధికారి తప్పకుండా ఊరికి న్యాయం చేయాలని, సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని, తక్షణమే ఊరిలోని సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే దరఖాస్తులను అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ తాను దగ్గరుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా అటవీ శాఖ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ శివయ్య,మండల వ్యవసాయాధికారి సతీష్ కుమార్, గ్రామ కార్యదర్శి కమల, ఏపీవో రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి : ఎంపీడీకే అరుణ



ఆత్మకూర్ (వనపర్తి జిల్లా) ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని పాలమూరు ఎంపీ డీ కే అరుణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఆమె అవర్ చింతాత్మకు ఉమ్మడి మండలాల పర్యటనలో భాగంగా ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద



రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించే ఇండ్లలో సగం కేంద్ర ప్రభుత్వానివని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో కేంద్ర వాటా ఉందని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి సర్పంచులు, వార్డు సభ్యులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు అన్ని భారతీయ జనతా పార్టీ గెలిచేటట్టు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు. బూత్ స్థాయిలో అధ్యక్షులు ఆయా బూత్ లలో కష్టపడి పని చేసి బిజెపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ బూత్ అధ్యక్షులు నీలారెడ్డి, శివశంకర్, మండల అధ్యక్షులు అశోక్, భూపాల్, నాయకులు వంశి, నరసింహ, మహేందర్ రెడ్డి, హరీష్, రమేష్ రెడ్డి, లక్ష్మన్న, రామకృష్ణారెడ్డి ,అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# దేశపాత్రునిపాలెం గ్రామంలో, వైభవంగా శ్రీ బంగారమ్మ తల్లి తీర్థం మహోత్సవం



విజయనగరం జిల్లా : కొత్తవలస మండలం, జనం రిపోర్టర్ : దేశపాత్రునిపాలెం గ్రామంలో స్థానికంగా ప్రతి సంవత్సరం ఆచార ప్రకంగా, సుమారు100 సంవత్సరాల నుండి ఈ యొక్క గ్రామానికి మంచి జరగాలంటూ శ్రీ బంగారమ్మతల్లికి ఈరోజు తెల్లవారుజాము నండి పసుపు కుంకుమలు ఇచ్చేందుకు మండలంలో ఉన్న వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతను




దర్శించుకున్నారు, ఈ సందర్భంగా, ఆలయ అర్చకులు, మరియు జనసేన పార్టీ కొత్తవలస మండల అధ్యక్షులు గోరపల్లి రవికుమార్ మాట్లాడుతూ, బంగారమ్మ తల్లి ప్రత్యేకత కోసం ఈ సందర్భంగా కొత్తవలస స్టార్ట్ జర్నలిస్ట్ యూత్ అసోసియేషన్ , మీడియా సభ్యులు ద్వారా ప్రజలకు ఈ సందర్భంగా అమ్మవారి యొక్క ప్రత్యేకత కోసం వివరించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు, గోరపల్లి చిన్నబాబు జనసేన నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలను విడుదల చేసిన ఎంపీ



అమరచింత (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలను పాలమూరు ఎంపీ డీకే అరుణ గురువారం అమరచింతల విడుదల చేశారు. స్తుతిలయల సృజనయా కల్చరల్ అకాడమీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు శిక్షణ ఉంటుందని వందేమాతరం ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బాలకృష్ణ తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు శాస్త్రీయ నిత్యం జానపద్ద మొత్తం కూచిపూడి పేరని శాస్త్రీయ సాంప్రదాయ పాశ్చాత్య నృత్యాలతో పాటు యోగ సూర్య నమస్కారాలు ధ్యానం త్రిబుల్ యల్ ఎం ఎన్ ఎస్, ఎం ఎల్ ఏ, లాంగ్వేజ్ లైఫ్ స్కిల్స్ లో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, మౌనిక, రామేశ్వరి పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకల



నార్పల మండలం(జనం రిపోర్టర్ ): తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణం లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, విద్య,ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఘనంగా



నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.అలాగే కూరగానిపల్లి చెన్నకేశవ ఆశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేశారు. మరియు సత్యసాయి అనాథ ఆశ్రమం నందు చిన్నపిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి అన్నదానం చేసారు.ఈ సందర్భంగా ,జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా ఉంటూ తాతకు తగ్గ మనవుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన మన నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సాగునిటీ సంఘము అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు, కన్వీనర్ ఎర్రినాగప్ప,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుళ్లాయప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్,లక్ష్మి నారాయణ,తెలుగు యువత నాయకులు చంద్రబాబు, మహేష్,వెంకటనారాయణ రెడ్డి,బాలయ్య యూనిట్ ఇంచార్జ్ లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, మండలం లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకున్న ఆకుల విజయకుమార్ ,,బాబు



నార్పల (జనం రిపోర్టర్ ):నార్పల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఆటోలో ఉన్న బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆటో మరియు ఆటోలో ఉన్న స్టీల్ సామాన్లు పూర్తిగా ఖాళీ బూడిద అయిపోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత బాధితుల యొక్క ఆర్థనాదాలకు చలించిపోయి బాధితులకు బాసటగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు 5000 రూపాయలను బాధితులకు అందజేసి వారికి బాసటగా నిలిచారు.

## ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొన్న ఐ జి పి మరియు ఎస్పీ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు ఈ రోజు మల్టీ జోన్ -2 ఐ జి పి సత్యనారాయణ మరియి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి దుద్యాల



మండలం లోని హకీంపేట్ గ్రామం లో గ్రామ సభలో పాల్గొనడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ బొంరాస్ పేట్ మండలం లోని హకీం పేట్ గ్రామం లో కూడా గ్రామ సభ పాల్గొనడం జరిగింది.

# విజయవాడ ఎంపీ కార్యాల యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



విజయవాడ (జనం రిపోర్టర్ ): విజయవాడలోని ఎంపి కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేశినేని నాని కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, గత ప్రభుత్వ అరాచక విధానాన్ని నిగ్గదీసి ఎండగట్టి, ప్రజల కొరకు రాష్ట్రం కొరకు నిలబడిన వ్యక్తి నారా లోకేష్, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు అందినందుకు నిరంతరం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎంపీ అన్నారు , రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు రాష్ట్రంలో యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకు ప్రపంచస్థాయి కంపెనీల సీఈఓ లతో చర్చలు జరిపి రాష్ట్రానికి కంపెనీలు రప్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని కొనియాడారు. ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గొట్టముక్కల రఘు రామ రాజు, కార్పొరేటర్ చందుపాటి ఉష,,మాజీ మేయర్ శకుంతలా, మైనారిటీ నాయకులు కరీముల్లా టిడిపి డివిజన్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధారూర్ రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను నిలుపాలి..!!

**భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సిఫార్సు మేరకు, సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ జీ కి మరియు డీజీఎంకోట్ల ఉదయ్ నాథ్ కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ధారూర్ రైల్వే స్టేషన్ లో తాండూర్ ప్యాసింజర్, బీజాపూర్ ఎక్స్ప్రెస్, హుబ్లీ ఎక్స్ప్రెస్ రైళ్లను నిలపాలని, ధారూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలుగా ఉంటుందని కోరారు, వారి వినతికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి.




పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం పచ్చల తాడిపర్రు గ్రామ జిబిసి రోడ్డుపై గురువారం రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం గుంటూరు వైపు నుండి ద్విచక్ర వాహనంపై బాపట్ల కు చెందిన మెరుగు మాల రత్నకుమారి ఆమె భర్త పొన్నూరు వైపు వస్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొని రత్నకుమారి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్తకు స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో 'క్రీడోత్సవ్ - 2025' పోస్టర్ విడుదల..!"





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):క్రీడోత్సవ్ - 2025లి 'ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , డిగ్రీ కాలేజీ లో పోస్టర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ హరీష్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక మరియు మానసిక దృఢతకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల సర్వాంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి, సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో, గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేసి, వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయికళాశాలలు మరియు పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్ సాగర, ఉపాధ్యక్షులు దయాకర, సంజీవ్,రాష్ట్రయ కళామంచి సభ్యులు శ్రీధర, జిల్లా ఖేల్ కన్వీనర్ మురళి కృష్ణ సాగర్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఆరేటి





పొన్నూరు (జనం రిపోర్టర్ ):గతప్రభుత్వం విస్మరించిన భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరేటి రామారావు అన్నారు. గురువారంఅనారోగ్య కారణాలతో మృతి చెందిన నిడుబ్రోలు లోని నార్త్క్యాబిన్ పేట నివాసి కలవకొల్లువెంకటేష్.(30సం)మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. గత ప్రభుత్వంచనిపోయిన వారికి కూడా ఆర్థిక సహాయం చేయలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులనుఆదుకుంటామని హామీ ఇచ్చినాఇంతవరకు కూటమి ప్రభుత్వంభవన నిర్మాణ కార్మికులను ఆదుకోలేదన్నారు. చనిపోయిన కలవకొల్లువెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోవాలని డిమాండ్ చేశారు..రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వము వెంటనే గు%ా

# చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీకే అరుణకు వినతి



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ): కేంద్ర ప్రభుత్వ రికవరీ విధానం సాకుతో కృష్ణవేణి యాజమాన్యం చెరుకు రైతులను నష్టపరుస్తున్నందున రికవరీ విధానాన్ని రద్దుచేసి గిట్టుబాటు ధర టన్నుకు రు 6000 /ఇప్పించుట గురించి కృష్ణవేణి చెరకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సంఘం తమరితో విన్నవించుకోవడం ఏమనగా మన ఉమ్మడి జిల్లాలోని కృష్ణవేణి పరిశ్రమ యాజమాన్యం కేంద్ర ప్రభుత్వ రికవరీ విధానాన్ని సాకుగా తీసుకొని పరిశ్రమ పరిధిలో చెరుకు పండిస్తున్న రైతులను కోట్లల్లో నష్టపరుస్తున్నారు, ఈ ధర విషయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశ్రమ యాజమాన్యంతో ఎన్ని మార్లు చర్చించిన వారు ధరను పెంచడం లేదు ,చెరుకు పంటను అభివృద్ధి చేయడం లేదు, అంతేగాక పరిశ్రమ వారు ఉమ్మడి జిల్లాలోని రైతులకు టన్నుకు కేవలం 3366 రూాలు ధరను ఇస్తూ జహిరాబాద్ దళారుల నుండి టన్నుకు 4250 రూాలు ఇచ్చి కొనుగోలు చేస్తూ మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చెరుకు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ముఖ్యంగా పరిశ్రమ వారు కేంద్ర ప్రభుత్వ (ఎఫ్ఆర్పి) రికవరీ శాతం ప్రకారం చెరుకు రైతులకు ధరను ఇస్తామంటున్నారు . కేంద్రం రికవరీ శాతాన్ని ఏ విధంగా ఏ పద్ధతుల ద్వారా లెక్కించాలి రికవరీ శాతాన్ని ఏ విత్తనం వేసి ఎన్ని నెలలు పండిస్తే రికవరీ వస్తుందని (కేంద్ర రాష్ట్ర అధికారుల పరిశీలన లేకుండా) యాజమాన్యానికి ఎటువంటి సూచనలు షరతులు విధించనందున దీనిని ఆసరా చేసుకొని యాజమాన్యం చూపించే రికవరీ శాతాన్ని నమ్మాల్సిందేనా, అయితే కేన్ కమిషనర్ డిసిసి ,ఎసిసి స్థాయి ఉన్నత అధికారులు ఉన్నప్పటికీ వీరు ఎవరు కూడా ఒక్కరోజు కూడా రికవరీ శాతాన్ని ఇప్పటివరకు పర్యవేక్షించడం లేదు, కృష్ణవేణి పరిశ్రమ ప్రభుత్వ రంగ పరిశ్రమ కానందున ఎలాంటి విచారణ చేసే అవకాశం లేదు, కేంద్ర ప్రభుత్వం వరి, కంది, పత్తి ,మొక్కజొన్న, మినుము తదితర పంటలకు తేమశాతాన్ని పెంచడం లేదు వాటి ధరను మాత్రం కింటాలుకు(100 కిలోల)కు రూ 120 నుండి 600 రులుదాకా పెంచి చెరుకు పంటకు మాత్రం (1000కిలోలు)కు వెయ్యి నుండి 1500 రూ ల వరకు పెంచాల్సింది పోయి రు 100, నుండి రు150 మాత్రమే పెంచింది అదే సమయంలో రికవరీ శాతాన్ని మాత్రం 8.30% నుండి 9.10,% 10,00,%10.25% లకు వరుసగా పెంచడం వల్ల కేంద్రం పెంచిన ధర రైతులకు దక్కకుండా పోతున్నది. కేంద్ర ప్రభుత్వ రికవరీ విధానం చెరుకు పరిశ్రమల యజమానులకు అనుకూలంగా ఉండటం వల్ల దేశంలోనూ, రాష్ట్రంలోనూ రైతులు కోట్లల్లో నష్టపోతున్నారు, దీంతో చెరుకు పంటను రైతులు పండించలేక ఇతర పంటల వైపు వెళుతున్నందున చాలా చెరుకు పరిశ్రమలు మూతపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి మూతపడుతున్నాయి కూడా. కేంద్ర ప్రభుత్వం చెరుకు ఉప ఉత్పత్తులైన ఇత్తనాల్, డిస్టిలరీ, డీకంపోస్ట్ ,పవర్ తదితరాలపై పెంచిన ధరలతో యజమానులు డబ్బులు అర్జిస్తూ చెరుకు రైతులకు మాత్రం మద్దతు ధర ఇచ్చిరైతులను నిలబెట్టుకోవడం లేదు, ముఖ్యంగా కృష్ణవేణి పరిశ్రమ ఈడి రవి గారు జహీరాబాద్ నుండి టన్ను చెరుకు రూాలు 4250 ధర ఇచ్చి తీసుక వచ్చి గానుగ ఆడిస్తున్న రికవరీ రావడం లేదు గత 5,6, సంవత్సరాలుగా టన్ను చెరుకు దాదాపు 600 నుండి 800 రూాలు దాకా రైతులు నష్టపోతున్న రికవరీ పేరుతో రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల కన్నా రూ 300- 433/ వరకు తక్కువ ధర ఇస్తామనడం ఎంతవరకు న్యాయమైందో తమరు ఆలోచించి మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని చెరుకు రైతుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ క్రీడా పోటీలు





రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక భాష్యం పాఠశాలలో వార్షికోత్సవ క్రీడా పోటీలను గురువారం నాడు ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకలలో విద్యార్థులందరు రేపల్లె పుర వీధులలో స్టే ఫిట్ ఫీల్ ఫిట్ అంటూ నినాదాలు చేస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన పిల్లలని ఉద్దేశించి మాట్లాడుతూ వారి చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకుంటూ ఇప్పుడున్న కాలంలో విద్యార్థులకు ఆటలు మరియు వ్యాయామం ఎంతో అవసరమని ప్రతి రోజు 30 నిమిషాల వ్యాయామం మీ దినచర్యగా మారాలని తెలియజేశారు. ఈ విధమైన ఆటలు ఆడటం వలన శారీరక దృఢత్వం పెరగటంతో పాటు మానసికంగా కూడా ఉంటారని తెలియజేశారు. భాష్యం జోనల్ అధికారి హృదయ్ రాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు 23/01/2025 నుంచి 31/01/2025 వరకు జరుగుతాయని తెలియజేశారు. పిల్లలు చదువుతో పాటు ఆటల్లో కూడా రానించలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, ఛాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిర మరియు వ్యాయామ ఉపాధ్యాయిలు సురేష్, భార్గవి పాల్గొన్నారు...

## భారతీయ యువత కు ఊపిరి నేతాజీ సుభాష్ చంద్రబోస్




రేపల్లె (జనం రిపోర్టర్ ):అచంచలమైన దేశభక్తి, మహోన్నతమైన హిమాలయాల కన్నా శక్తివంతమైన గుండె ధైర్యం, లక్ష్యాన్ని సాధించగల అసాధారణ మనో శక్తి కలగలిపిన భారతదేశ స్వాతంత్ర్య సమర మహాయోధుడు పూజ్యులు ఇండియన్ నేషనల్ ఆర్మీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, అప్పటి రోజుల్లో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన భారతీయ యోధుడు నేతాజీ అని సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ మరియు స్టేట్ లెవెల్ సర్టిఫైడ్ ఏ గ్రేడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భరత జాతి యా వత్తు మూడు రోజులపాటు పరాక్రమ దివస్ ను పాటిస్తున్న సందర్భంగా నగరంలోని సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ యువక్ కేంద్ర గుంటూరు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కిరణ్మయి దేవి రెడ్డి వారి సహాయ సహకారాలతో నడుస్తున్న స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు జరిగిన ఒక సమావేశంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రభాకర్ రావు తెలియజేశారు. ప్రభాకర్ రావు మాట్లాడుతూ నేతాజీ భారతీయ యువశక్తికి ప్రతీక అని ఆ మహా యోధుడు ఇచ్చిన స్ఫూర్తి అనేక కోట్ల మంది యువత భారతీయ స్వాతంత్ర్య మహాసంగ్రామం లో పాల్గొనేందుకు దారి చూపిందని ఆయన తెలియజేశారు. ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా యువత తప్పనిసరిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి యోధుల త్యాగాన్ని పొరపాటున కూడా మర్చిపోరాదని, ఈ మహా స్వాతంత్ర సమరయోధులను నిరంతరం గుర్తుంచుకోవాలని కోరారు. ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈనాటి యువత విదేశీ సంస్కృతి మోజులో పడి ప్రపంచీకరణ అనంతరం పెచ్చు పెరుగుతున్న వికృత పోకడలకు బానిసలై పాము బలహీనులవటమే కాకుండా భారత జాతిని కూడా 15 గా మారుస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహోన్నతులను ఆదర్శంగా తీసుకుని తమ ఆదర్శప్రాయంగా ఉంటూ తమ కుటుంబానికి అండదండలుగా ఉండాలని అలానే భారతజాతి గౌరవాన్ని నిలిపే ఒక మహోన్నత శక్తులుగా తయారు కావాలని కోరారు. మొదట నేతాజీ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఫార్డు ప్రోగ్రాం కన్వీనర్ జాలాది దేవదానం, ట్రైనర్ దేవకరణ మరియు ట్రైనీలు పాల్గొన్నారు.

## వస్త్ర ఉత్పత్తి సంఘం అధ్యక్షునిగా ఇప్పనపల్లి రాజేశం ఎన్నిక



చొప్పదండి, (జనం రిపోర్టర్ ): గురువారం రోజున పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో జరిగిన మండల వస్త్ర ఉత్పత్తి సంఘం నూతన కార్యవర్గం లో అధ్యక్షునిగా ఇప్పనపల్లి రాజేశం ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యవర్గాన్ని స్థానిక మార్కండేయ దేవాల సంఘం గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమం లో నూతన అధ్యక్షులు ఇప్పనపల్లి రాజేశం మాట్లాడుతూ.... నా నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన అన్నారు.ఉపాధ్యక్షులుగా మెరుగు ఓదెలు, ఎలిగేటి శ్రీనివాస్,ఎలిగేటి గంగరాజు, ప్రధానకార్యదర్శిగా ఎనగందుల మల్లేశం, కోశాధికారిగా కట్ల నాగరాజు, సహయకార్యదర్శులు అనుకుండ్ల లక్ష్మి రాజం, కట్ల మల్లేశం, చిట్టి పెల్లి రాజ కొమురెల్లి , రెంణికుంట రాజయ్య, గౌరవ అధ్యక్షులు ఎన్నం మునీందర్, కార్యవర్గ సభ్యులు కొక్కుల కృష్ణహరి,దేవసాని మల్లేశం,ఎలిగేటి పెద్ద శ్రీనివాస్, పోతు రాజమల్లు,వడ్లకొండ రాములు, జక్కని కైలాసం,మోర వెంకటేశం లు ఎన్నుకొబడ్డారు.

## ప్రాధాన్యతా ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుంది.....
### -రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 23. ప్రాధాన్యతా ప్రకారం అర్హులరరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గురువారం 30వ. డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్త ఆహార భద్రతా కార్డులు, ఈ నెల 26 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వార్డు సభలో రామగుండం మండల తహాశీల్దార్ కుమార స్వామి , గర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , ఎ ఇ . మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం 5, 10, 15, 20, 25, 29, 30 35, 40, 45, 50 డివిజన్ లలో వార్డు సభలు జరిగాయి.

## గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సర్కిల్ పోలీస్ స్టేషన్లను పరిశీలించిన సౌత్ జోన్ డిఎస్పి భానోదయలా అండ్ ఆర్డర్ ప్రాబ్లం తలెత్తకుండా చూస్తామన్నారు



(జనం రిపోర్టర్ ):ఓపెన్ డ్రింకింగ్, రోడ్డు ప్రమాదాలు వాటిపై దృష్టి పెట్టి త్వరలోనే వాడికి ఒక పరిష్కార మార్గం చూపిస్తామన్నారుసౌత్ జోన్ డిఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈరోజు ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ప్రత్తిపాడు పెదనందిపాడు, కాకుమాను పోలీస్ స్టేషన్లను పరిశీలించడం జరుగుతుందన్నారు

## హేళన చెక్కిన శిల్పం మా నారా లోకేష్
### తనని తాను శిల్పంలా చెక్కుకోని ఎందరికో ఆదర్శంగా నిలిచాడు
### కష్టాల్లో ఉన్న పార్టీని, నాయకులు, కార్యకర్తలకు యువగళం పాదయాత్రతో వెన్నంటే ఉన్న నాయకులు లోకేష్
### రాష్ట్రాని పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటన కొనసాగుతోంది
### ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల,(జనం రిపోర్టర్ ):రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు టీడీపీ నేతలు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, కంచకచర్ల మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 42 కేజీల భారీ కేక్ ను కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి.. సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్" అంటూ కొనియాడారు. ముఖ్యంగా యువగళం అనే పాదయాత్ర ద్వారా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో టిడిపిపై పట్టు ఏర్పడేలా చేశాడున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ప్రజలకు తెలియజేశారన్నారు. గ్రామ గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో లోకేష్ తెచ్చిన మార్పులు విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచిలా మారాయన్నారు. ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనతో రాష్ట్రానికి పెట్టుబడుల తేవడమే లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. వివిధ కంపెనీల అధినేతలతో లోకేష్ భేటీ అవుతూ.. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న ప్రొహిబిషన్ పోలీసులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):డిప్యూటీ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్,ఒంగోలు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ,బాపట్ల వారి ఆదేశాలు మేరకు నిజాంపట్నం లో మిలిటరీ మద్యం అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేర బాపట్ల వెంకటేశ్వర రావు ఆధ్వర్యములో బాపట్ల ఈ ఎస్ టి ఎఫ్ ఎస్ ఐ ఏ శ్రీనివాస రావు మరియు స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్ద్వరి శ్రీరామ్ ప్రసాద్ గారు గురువారం వారి వారి సిబ్బందితో కలిసి నిజాంపట్నం మండలం లో దాడులు నిర్వహించగా రెండు ప్రాంతాలలో లో మద్యం అమ్ముతూ ఇరువురును అరెస్ట్ చేసి మొత్తం 17 బాటిల్ ల మిలటరీ మద్యాన్ని స్వాదినపరచుకున్నారు. ఈ సందర్భముగా ఈ ఎస్ టి ఎఫ్ ఏపీఈఎస్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో ఎవరైనా మిలిటరీ మద్యం మరియు అక్రమ మద్యం అమ్మకాలు జరిపిన యెడల తగు సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసారు.అంతే కాకుండా నాటుసారా సంబందించిన సమాచారమును ఇవ్వవలసినదిగా కోరడమైనది . ఈ దాడులలో కానిస్టేబుల్ , పే శ్రీనివాసరెడ్డి , కె వెంకట రమణ , ఎస్ పెద్దయ్య ,వాసుదేవ రెడ్డి,గోపి కృష్ణ మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## జిల్లాను పునరుత్పాదక ఇంధన హబ్‌గా తీర్చిదిద్దుదాం..
: ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులేద్దాం
: సమష్టి భాగస్వామ్యంతో సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలుపుదాం
:ప్రతిఒక్కరూ పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): ఎన్‌టీఆర్ జిల్లాను పునరుత్పాదక ఇంధన హబ్‌గా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.విద్యుత్ శాఖ, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎనికేపాడులో జరిగిన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన జనజాగృతి ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. సూర్యఘర్ పథకం ద్వారా స్థానిక నివాసి ఆర్.వీరరాఘవయ్య 15 రోజుల కింద ఏర్పాటుచేసుకున్న సోలార్ ప్యానెల్ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకం ద్వారా ఇంటి పైకప్పుపై అధిక రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని.. ఈ పథకం అమలుపై




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పథకాన్ని జిల్లాలో పెద్దఎత్తున అమలుచేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందొచ్చని, ఈ విధంగా గత రెండు నెలల్లో లబ్ధిదారులకు రూ. 33 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల కనెక్షన్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని.. ఇప్పటివరకు దాదాపు 60 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. సౌర శక్తి ద్వారా కాలుష్యం లేని పర్యావరణ హిత ఇంధనాన్ని పొందొచ్చని.. పథకం అమల్లో జిల్లాను నెం.1గా నిలపడంలో, పునరుత్పాదక ఇంధన రంగంలో స్వయంసమృద్ధి దిశగా అడుగులేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నోడల్ అధికారి ఎం.భాస్కర్, సర్పంచ్ ఆర్.పూర్ణచంద్రరావు, వైస్ సర్పంచ్ టీవీవీఎస్ ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపిని అభివృద్ధి పథంలో నడిపించడానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు లోకేష్ : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
### భవానీపురంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు
### విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, పుస్తకాలు పంపిణీ





ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): యువగళం సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చుతూ...రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 40 వ డివిజన్ లోని భవానీ పురం బ్యాంక్ సెంటర్ గాంధీ బొమ్మ రోడ్ వద్ద తెలుగు యువత నాయకులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరాతో కలిసి పాల్గొన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ కేక్ కట్ చేసి ప్రజలందరి తరుఫున లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ , పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విద్య, ఐటీ శాఖల మంత్రిగా నారా లోకేష్ చూపిస్తున్న చొరవ, సమర్థత రాష్ట్రంలో రాబోయే తరానికి ఒక ఉజ్వల భవిష్యత్తు అందిస్తుందన్నారు. ప్రజాభివృద్ధికి గురించి అనుక్షణం ఆలోచిస్తూ నిరంతరం అందుకోసం కష్టపడే లోకేష్ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, తెలుగు యువత నాయకులు కాంద్రేగుల రవీంద్ర, గుర్రం కొండ, తెలుగు మహిళ నాయకురాలు నసీమాలతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం -24 -జనవరి-2025

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



విజయవాడ (జనం రిపోర్టర్ ): నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నూకల మధుకర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మధుకర్ సుభాష్ చంద్రబోస్ జయంతిని' పరాక్రమ దివస్,గా జరుపుకుంటున్నామని సుభాష్ చంద్రబోస్ స్వాతంత్రం కోసం పోరాడిన తీరును ప్రతి ఒక్క యువత గుర్తు చేసుకోవాలి, యువత సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని గుర్తు చేసుకొని ముందుకు నడవాలని, చంద్ర బోస్ ' ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి భారత దేశ యువతతో పాటు విదేశాల మద్దతు కూడగట్టి బ్రిటిష్ వారికి చుక్కలు చూపించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందంటే అందులో సుభాష్ చంద్రబోస్ పాత్ర చాలా ముఖ్యమైందని ఆయన దేశం కోసం చేసిన త్యాగాన్నిఎన్నటికి మర్చిపోకూడదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, వల్లూరి గంగాధర్,బిఎస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):యువగళం సారధి, నవశఖానికి వారధి, కార్యకర్తల రక్షకుడు, నేటి యువతరానికి స్ఫూర్తి, భవిష్యత్తు తరాలకు భరోసా, తాత గారి తేజం, తండ్రి గారి నైజం, పునికి పు దేచ్చుకున్న యువనాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి జన్మదిన వేడుకలు మండల కేంద్రం నిజాంపట్నంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం సుబ్బయ్య నివాసంలో నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకును కత్తిరించి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, టిడిపి నాయకులు గంగరాజు, మోహన్ రావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ):జగ్గయ్యపేట, జనవరి 23: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తె.దే.పా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం



ఆత్మకూర్ (వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వాణి ఉన్నత పాఠశాలలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు నాయక్ హాజరయ్యారు. రోడ్డు భద్రతపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు, డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారే వాహనాలు నడపాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు వచ్చిన తర్వాత వాహనాలు నడపడమే ఉత్తమని సూచించారు. ప్రతిరోజు దేశంలో ఒక లక్ష అరవై వేల




మరణాలు రోడ్డు ప్రమాదం రూపంలో జరుగుతున్నాయని. తెలంగాణలో రోజుకు 20 మరణాలు జరుగుతున్నాయని తెలిపారూ. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని రక్షించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం రోడ్డు ప్రమాదాలపై తమ కళారూపాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ లత అభిలాష గంగాధర్ ఉపాధ్యాయులు రాఘవేంద్ర గౌడ్ వెంకటేశు రుచి పరమేష్ పిటి పాల్గొన్నారు.

## ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు, స్వాతంత్ర్య ఉద్యమంలో అజేయంగా పోరాడి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

### : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,(జనం రిపోర్టర్ ):నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయం నందు గురువారం నాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూటమినేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు, సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత జాతీయోద్యమంలో యువగళానికి ప్రతీకగా నిలిచి తెల్లదొరలను ఎదిరించిన ధీరోదాత్తుడు సుభాష్ చంద్రబోస్. నేతాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి అందరూ ఘనమైన నివాళులు అర్పిద్దాం. జాతికి చంద్రబోస్ అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తూ మన సమాజంలోని ప్రజల హక్కులను, స్వేచ్ఛను కాపాడుకుందామని తెలియజేశారు.

## భారతీయ యువత కు ఊపిరి నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగం మరువలేనిది

### గొప్ప దేశ భక్తుడు,మహోన్నత వ్యక్తిత్వం కలవారు సుభాష్ చంద్రబోస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి




చొప్పదండి,(జనం రిపోర్టర్ ):అచంచలమైన దేశభక్తి, మహోన్నతమైన హిమాలయాల కన్నా శక్తివంతమైన గుండె ధైర్యం, లక్ష్యాన్ని సాధించగల అసాధారణ మనో శక్తి కలగలిపిన భారతదేశ స్వాతంత్ర్య సమర మహాయోధుడు,ఇండియన్ నేషనల్ ఆర్మీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, అప్పటి రోజుల్లో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన భారతీయ యోధుడు నేతాజీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు,మహనీయులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ త్యాగం మరువలేనిదన్నారు.వారికి మొదటి ప్రాధాన్యత దేశం మాత్రమేనని తర్వాతనే నేను, నా కుటుంబం అనుకునే గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలవారన్నారు.దేశం కోసం చావడానికైనా సిద్ధంగా ఉండాలని, లేకుంటే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదన్న గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, వొళ్ళల కృష్ణహరి,గుర్రం రమేష్ గౌడ్, మునీగాల సుధాకర్ గౌడ్,నెరుమట్ల మల్లేశం,ఆకుల సురేష్,తొడేటి దేవిడ్, దుస కైలాషపతి, పఊరి ప్రసాద్, చికట్ల గంగరాజు, యమ తిరుపతి,అజయ్ బాబు, కృతం పురుషోత్తం,ఆకుల సురేష్ , జహంగీర్, నెంబర్ కనకయ్య,రజాక్,గడమల్ల గంగారం,ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్ గొల్లె సంపత్ కల్యాణపు శ్రీనివాస్, ఇసారపు అజయ్ తోడేటి విద్యా సాగర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 కోట్ల 74 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె రూరల్ మండలం పోటుమెరక మాదిగపల్లి, తుమ్మల పంచాయతీ బొందలగరువు, మోళ్లగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీ మరియు కట్టవ గ్రామాలలో జల్ జీవన్ మిషన్లి పథకం ద్వారా 8 కోట్ల 73 లక్షల 50 వేల రూపాయల తో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్సలి కు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్లి , కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ శ్రీ పంతాని మురళీధరరావు మరియు టీడీపీ – జనసేన – బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు...

## గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం



చొప్పదండి,(జనం రిపోర్టర్ ): మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం ను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి గంగారాం కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుర్వాసనగా మారిన పంట కాలువ, తూడు తొలగింపుకు రసాయనాలు వినియోగం.



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):శివారు ప్రాంతం అయిన మొగల్తూరు ప్రధాన పంట కాలువ దుర్వాసనతో కంపుకొడుతోంది. పంట కాలువ లో పేరుకుపోయిన తూడు ను తొలగించడానికి అధికారులు పలు రకాల రసాయనాలను చల్లడం తో తూడు కుళ్ళి పోయి దుర్వాసన వెదజల్లుతోంది. నిడదవోలు నుండి ప్రవహించే పంట కాలువ మొగల్తూరు లాకు వరకూ ప్రవ హించి ఇక్కడ మిగులునీరు ఉప్పుటేరులో కలుస్తోంది. ఇదే ప్రధాన కాలువ నీటిని తీరంలో మొగల్తూరు, రామన్నపాలెం, కెపిపాలెం, పేరుపాలెం గ్రామాల్లోని వరి సాగుకు మొగల్తూరు, కెపిపాలెం బహుత్తర మంచినీటి ప్రాజెక్టులకు ఈనీటిని లిఫ్ట్ చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాలు, తూడు పువ్వుల మొక్కలు గుర్రపు డెక్కను ప్రొక్లెయిన్ లేదా కూలీలతో తొలగించకుండా రసాయనాలు పంట కాలువల్లో నేరుగా స్ప్రే చేయడంతో కాలువల్లో ఉండే తూడు కాస్త కుళ్ళికిందకు దిగిపోతోంది. దీంతో ప్రధాన కాలువలో శివారున ఉన్న నీరు కాస్త కలుషితంగా మారి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇదే నీటిని పంట బోదెలు, చిన్న, చిన్న పంట కాలువల ద్వారా లిఫ్ట్ అయ్యేక్రమంలో ఆనీటిని తాగుతున్న పశువులు, కాలువలో ఇతర జలచ రాలుకు ప్రమాదం సంబవించే అవకాశం ఉందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇదే కాలువ నీటిని కెపి పాలెం, మొగల్తూరుల్లోని సిబిడబ్ల్యు మంచినీటి ప్రాజెక్టు చెరువులకు వాడుతున్నందన ఈనీటిని తాగుతున్న ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు సంబవిస్తాయోనని తీర గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తాగునీటికి శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ మానవ, జంతు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువ ఎగువ నుండి సమగ్ర నీరు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ చలానాలను కట్టాల్సిందే!!!




నార్పల / జనవరి 23 (జనం న్యూస్) : గత కొన్ని నెలలుగా గా పెండింగ్ లో ఉన్న మోటారు బైకుల చలానాలను నార్పల కూత లేరు బ్రిడ్జి వద్ద పోలీసులు మోటారు బైకులను తనిఖీ చేసి చలానాలను వసూలు చేయడం జరిగింది. అలాగే ప్రతి మోటారు బైకు యొక్క రికార్డ్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్ వలి, దేవదాసు, రాఘవేంద్ర, సుంకయ్య, భార్గవ రాముడు, రాము తదితరులు పాల్గొన్నారు

## ఆకుల బాబు నేత్రుత్వంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





నార్పల / జనవరి 23 ( జనం న్యూస్) మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు నేతృత్వంలో మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల ఆంజనేయులు, ఆకుల బాబు, ఆకుల తేజ, ఆకులకిషోర్ కుమార్ లు టిడిపి పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేసి మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లప్ప, వార్డ్ మెంబర్ కొత్త మిద్దె నాగభూషణ, సాలేహా, ఇస్మాయిల్, మల్లారెడ్డి, ప్రదీప్ ఆచారి, భరత్, పవన్, కుమార్, కుళ్లాయప్ప, శివయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 27న చేపల చెరువు బహిరంగ వేలం



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర మండలం హరేసముద్రం పంచాయతీగల చేపల చెరువులు వేలంపాట 27వ సోమవారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ,కార్యదర్శి,టీ.రాజేష్ తెలిపారు.మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ ల సమక్షంలో 2025-26ఫసలి సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటను 27వ సోమవారంనిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఈ వేలం పాటలోపాల్గొనే వారు హరేసముద్రం చెరువుకు పది వేలు రూపాయలు,డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అలాగే గ్రామపంచాయతీకి ఎటువంటిబకాయలు ఉండకూడదని. గ్రామపంచాయతీ షరతులతో వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అమృత్ 2.0 తో 24 గంటల తాగునీటి సౌకర్యం

## 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే నీటి ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీడీకే అరుణ





అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):మునిసిపాలిటీలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్ 2.0 చేపట్టినట్లు పాలమూరు ఎంపీ డీకే అరుణ తెలిపారు. గురువారం ఎంపీ అరుణ వనపర్తి జిల్లా అమరశింత మున్సిపాలిటీ కేంద్రంలోని దశమి కట్ట వద్ద అమృత్ 2.0 తాగునీటి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో



ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుల ఏర్పాటు చేసి కొళాయి తిప్పితే నీళ్లు వచ్చే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు మొత్తం 13 కోట్లతో ఐదు లక్షల లీటర్లతో ఒకటే ఆరు లక్షల లీటర్లతో మరో ట్యాంకు నిర్మిస్తామన్నారు. మున్సిపాలిటీ పాలక సభ్యుల అభ్యర్థన మేరకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాకపోవడం తనను బాధించిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం సోచనీ. రాష్ట్రంలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్రం నుండి సగం నిధులు వస్తాయని అయితే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మునిసిపాలిటీలలో పనులు జరుగుతున్నాయని ఇది ప్రభుత్వం విస్మరించవద్దన్నారు. ప్రధాని ఆవాస్ యోజన కింద ఇంటి నిర్మాణానికి డబ్బులు పంపిస్తే ఇక్కడి ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకోవడం సరికాద. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో అవకతవకలు జరుగుతున్నాయని ఇది గ్రామసభల్లో బయటపడిందన్నారు. పేదవానికి అర్హులైన వారికే కేటాయించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు తనను పిలవకపోవడం ఇక్కడి నాయకుల అహంకారానికి నిదర్శనం అన్నారు. గ్రామపంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ కేంద్రం నుండి డబ్బులు వస్తున్నాయని సిసి రోడ్లు గ్రామపంచాయతీ భవనాలు అంగన్ వాడి భవనాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మిస్తున్నారని ఇది ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ తహసిల్దార్ రవికుమార్ మున్సిపల్ కమిషనర్ రూరల్ నజీబ్ ఈఈ భాస్కర్ డిఈఆర్ శ్రీనివాస్ రావు చంద్రశేఖర్ మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్టు మేనేజర్ నరాల శ్రీనివాసులు కౌన్సిలర్లు రాజకుమార్ లావణ్య సింధు బిజెపి నాయకులు మేర్వ రాజు అశోక్ కుమార్ క్యామ భాస్కర్, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకాలు..!!

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్ ):నవాబుపేట మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి మాదిరెడ్డి, గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి ఎమ్మెల్సీ ప్రభుత్వ చిప్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్లే ఎమ్మెల్యే కాల యాదయ్య హాజరై ప్రజా పాలన కార్యక్రమంలో నాలుగు పథకాలను ఏర్పాటుచేసిన శు భ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లకొండ, చిట్టి గీద్ద, కడిచేర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే యాదయ్య..!!ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలు పరుస్తున్నారు.జనవరి 26 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు



అందిస్తాం.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి 12,000 రైతు భరోసా ఇచ్చే ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో నడుస్తుంది.రంగారెడ్డి జిల్లాలో లక్షా 300 మంది రైతులకు 770 కోట్ల రుణమాఫీ చేసినం.ఇంకా సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతాంచేవెళ్ల నియోజకవర్గంలో 20వేల మంది రైతులకు 185 కోట్ల రుణమాఫీ అందింది.నవాబుపేట మండలంలో 6237 మంది రైతులకు 43 కోట్ల రుణమాఫీ జరిగింది. ఈ కార్యక్రమం లో నవాబుపేట్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్, రాథోడ్ గీత సింగ్, పి ఏ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,నవాబుపేట్ మండల తాసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి మాధవ రెడ్డి, మోమిన్ పెట్ సీఐ, నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్,నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య,మండల అగ్రికల్చర్ అధికారి జ్యోతి, ఎంపీ ఓ విజయ్ కుమార్, ఏపీవో లక్ష్మీదేవి, వివిధ గ్రామాలపంచాయతీ కార్యదర్శులు అశోక్, అరుంధ, శ్రీకాంత్,నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సామ వెంకట్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు, ప్రభాకర్ రెడ్డి,మాదిరెడ్డిపల్లి, చిట్టి గిద్ద, ఎల్లకొండ, కడిచేర్ల, గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రావు గారి వెంకట్ రెడ్డి, తలారి యశోద, సుధాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మహమ్మద్ రఫీ, పద్మ రామచంద్రయ్య, వడ్డే రాములు, సంగారెడ్డి, పద్మ వెంకటరెడ్డి, నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందద, నరసింహారెడ్డి, ఖదీర్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కౌకుంట్ల వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి ప్రభాకర్,మాదిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్యామ్ రావు, దశరథ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, కడ్చెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్కయ్య, వెంకటేష్, కావలి అంజయ్య, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కరోబార్లు, వివిధ గ్రామ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ పై సుప్రీంకోర్టులో జరిగిన వాద ప్రతివాదనలు ప్రతి ఒక్కరు చదవి ఇతరులకు తెలియజేయండి

## ఓపిక తో పూర్తిగా ఆలోచించవలెను ..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఈ కేసులో చాలా పేరు ప్రతిష్టలున్న న్యాయవాదులు శ్రీ సోలి సోరాబ్జీ, ఫీజు 20 లక్షలు, శ్రీ కపిల్ సిబాల్ 22 లక్షలు, శ్రీ మహేష్ జీత్మలానీ 35 లక్షల దాకా తీసుకుని వీరంతా గోమాంస వ్యాపారుల తరఫున కేసును వాదించారు. ఇక మన శ్రీ రాజీవ్ భాయికు న్యాయవాదిని పెట్టుకునడానికి తగినంత డబ్బులేదని కోర్టుకు విన్నవించిన తరువాత " కోర్టు మీకు న్యాయ సహాయం ఇస్తే ?" అని అడిగినప్పుడు " అది సంతోషమే కానీ, కేసు మేమే వాదించేందుకు అనుమతించాలని" శ్రీ రాజీవ్ భాయి కోరారు. కోర్టు అలా అనుమతిస్తునే, శ్రీ %వీ జు% ఎస్కురి అనే న్యాయవాదిని ఈ కేసులో న్యాయ సహాయం కోసం నియమించడంతో కేసు కొనసాగింది.

### ఇక గోమాంస వ్యాపారుల వాదనలు చూద్దాం.

1వ వాదన: గోవును రక్షించి ప్రయోజనం ఏమీ లేదు. గోమాంసం ఎగుమతితో మన భారత ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. 2వ వాదన: గోవులకు తగినంత గ్రాసం ఈ దేశంలో లేక ఆకలితో చచ్చేకన్నా వాటిని చంపటం మంచిది. 3వ వాదన: మనదేశంలో మనుష్యులకే చోటులేదు. పశువులను ఎలా వసతి ఇస్తాం.4వ వాదన: మనకు అత్యంత విదేశీ మారక ద్రవ్యం మాంసాహార ఎగుమతల వలన వస్తుంది. 5వ వాదన: మాంసాహారం తినడం మతపరమైన హక్కు.ముస్లిం మతంలోని "ఎక్కువ గో హింసకు పాల్పడే ఖురేషీ" అనే వర్గంవారు ఈ వ్యర్థ వాదనలు చేసారు. ఈ వ్యర్థ వాదనలన్నిటికీ శ్రీ రాజీవ్ భాయి అత్యంత సహనంతో, అన్ని గణాంకాలను కోర్టు వారి ముందుంచారు. శ్రీ రాజీవ్ భాయి సమాధానాలు చూద్దాం. ఒక ఆరోగ్యంగా ఉన్న గోవు 3 నుండి 3.5 క్వింటాళ్ల బరువుంటుంది. దానిని చంపితే షుమారు 70 కిలోల మాంసం వస్తుంది. కిలోకి 50 రూపాయల చొప్పున మాంసం ఎగుమతి వలన లభించే డబ్బు రూ. 3,500/-. ఆవు రక్తానికి లభించే రొక్కం రూ.1500/- నుండి రూ.2000 వరకు. ఇక 30-35 కిలోల ఎముకలకు లభించే రొక్కం 1,000 నుండి 1,200/- . ఏతావాతా ఒక గోవును చంపి వీరు దేశానికి కానీ, వారి స్వార్థానికి గానీ, సంపాదించే మొత్తం డబ్బు రూ.7000/-ఒక ఆరోగ్యమైన గోవు రోజుకి 10కిలోల గోమయం,( ఆవుపేడ ), 3 లీటర్ల గోమూత్రం ఇస్తుంది. ఒక కిలో గోమయం తో 33 కిలోల ఎరువు తయారవుతుంది. దీనినే మనం సేంద్రీయ ఎరువు అంటాము. శ్రీ రాజీవ్ భాయి ఇలా చెపుతూంటే కోర్టు వారు " ఇది ఎలా సాధ్యం " అని అడిగారు. ఆయన తన వాదనను నిరూపించటానికి ధర్మాసనం ఒప్పుకున్న తరువాత కోర్టువారి ముందు శ్రీ రాజీవ్ భాయి ఒక కిలో గోమయంతో 33 కిలోల సేంద్రీయ ఎరువును తయారుచేసి కోర్టుకు సమర్పించారు. %× = జ% శాస్త్రవేత్తలు గోమయంతో చేసిన ఎరువును పరీక్షించి అత్యుత్తమ సేంద్రీయ ఎరువుగా ప్రకటించారు. ఈ సేంద్రీయ ఎరువు భూమికి కావల్సిన 18 సూక్ష్మపోషకాలు అందిస్తుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. ఈ సూక్ష్మపోషకాలలో సాగుచేసే క్షేత్రానికి కావలసిన మాంగనీసు, ఫాస్ఫేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కొబాల్ట్, సిలికాన్, మొదలైనవన్నీ ఉన్నాయని నిర్ధారించారు. రసాయినిక ఎరువులలో కేవలం 3 ఖనిజాలు మాత్రమే ఉంటాయి. కాబట్టి గోమయం ద్వారా తయారైన, సేంద్రీయ ఎరువు రసాయన ఎరువులకన్నా 10 రెట్లు గుణవర్ధకమైనది అని శ్రీ రాజీవ్ భాయి తన వాదనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వాదనతో అంగీకరించింది.శ్రీ రాజీవ్ భాయి కోర్టుకి అభ్యంతరం లేకపోతే, తన ఊరు వచ్చి, గత 15 సంవత్సరాలుగా తాను, తన కుటుంబ సభ్యులు ఒక కిలో గోవుపేడ నుండి, 33 కిలోల సేంద్రీయ ఎరువులు ఎలా చేస్తున్నారో, చూడమని ఆహ్వానించారు.తన వాదనలో శ్రీ రాజీవ్ భాయి ఒక కిలో సేంద్రీయ ఎరువు అంతర్జాతీయ విపణిలో 6 రూపాయలు (ఇది అతి తక్కువ ధర), అనుకుంటే, ఒక రోజుకు గోమాత రూ.1,800/- నుండి రూ.2,000/- దాకా ఆదాయం తెచ్చి పెడుతుంది. (33 కిలోల ఆవు పేడ నుండి 330 కిలోల సేంద్రీయ ఎరువు తయారు అవుతుంది కదా! 330 %ఇ =ం%.6/-). పైగా ఈ గోవుల కు ఆదివారం శెలవులు కానీ లేవు కదా! ఈ లెక్కన గోమాత వలన ఒక సంవత్సరములో అంటే 365 రోజులలో వచ్చే ఆదాయం 1800 %శ 365 = =ం%.6,57,000/- ఇదంతా గోమయము వలన అంటే "ఆవు పేడ" వలన వచ్చే ఆదాయం. శ్రీ రాజీవ్ భాయి ఇచ్చిన గణాంకాల ప్రకారం రమారమి 20 సంవత్సరాలు జీవించే గోమాత వలన వచ్చే ఆదాయం దాదాపు 1 కోటి 31 లక్షల 40వేలు రూపాయలు దాటిపోవడం చూచి ఆశ్చర్యం చెందారు. వేల సంవత్సరాల పూర్వం నుండి గోమయంలో "లక్ష్మి" నివసిస్తుందని మన పూర్వీకులు ఎందుకు భావించారో శ్రీ రాజీవ్ భాయి సశాస్త్రీయంగా సుప్రీంకోర్టులో గణాంకాల ద్వారా నిరూపించారు. ఇది హేళన చేసిన వారికి చెంపపెట్టు. "మెకాలే" చదువులు వంట బట్టించుకున్న వారు ఎన్నో ఏళ్ళుగా మన "గోమయం లో "లక్ష్మి" నివాసముంటుంది అంటే, వీళ్ళు మూరు?లు, వీళ్ళ సంస్కృతి ఇంతే, వీళ్ళు ఇలాగే మోసపూరిత మాటలు చెబుతారని నవ్విన వారు నోళ్ళు వెళ్ళబెట్టారు. ఇక "గోమూత్రము" పై శ్రీ రాజీవ్ భాయి గారి వివరణ - "ఒక గోవు రోజుకి 2 లేక 2.25 లీటర్ల గోమూత్రం ఇస్తుంది. ఇది అనేకరకాల వ్యాధులకు, మధుమేహం, క్షయ, కీళ్ళ వాతం, కీళ్ళకు సంబంధించిన అన్ని రోగాలు, ఎముకల మూలుగ కు సంబంధించిన వ్యాధులు మొదలైన 48 రకాలైన రోగాలన్నీ సమూలంగా నిర్మూలించ గలదని ఆ గోమూత్రం ద్వారా తయారు చేసిన ఆయుర్వేద మందులు, తెలుపు తున్నాయి. (చరక మహర్షి తన సంహిత లో గోమూత్రము ఉపయోగాలన్నీ ఎంతో వివరంగా చెప్పారు)".ఒక లీటరు గోమూత్రం భారతీయ విపణీ లో రూ.500/-లు గా ఉన్నది. అంతర్జాతీయ విపణిలో ఈ రేటు ఇంకా ఎక్కువ ఉన్నది. అమెరికాలో గోమూత్రం "పేటెంటు" కూడా చెయ్యబడింది. గోమూత్రానికి 3 పేటెంట్లు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం గోమూత్రాన్ని భారతదేశము నుండి దిగుమతి చేసుకుని, కాన్సర్ కు, మధుమేహానికి మందులు తయారు చేస్తున్నది. అమెరికాకు ఎగుమతి చేసే గోమూత్రపు రేటు ప్రస్తుతం (వాదనలు జరిగేటప్పుడు) ఒక లీటరు రూ.1,200/- నుండి రూ.1,300 దాకా ఉన్నది. ఆ లెక్కన గోమూత్రం వలన ఆదాయం రోజుకు రూ.3,000/- , వార్షిక ఆదాయం రూ.3000/- %శ 365 =% రూ.10,95,000/- , ఒక గోవు తన జీవిత కాలమైన 20 సంవత్సరాలలో కేవలం గోమూత్రం మీద ఇచ్చే ఆదాయం 3000%శ365శ20 =% 2,19,00,00 (అక్షరాల 2 కోట్ల 19 లక్షల రూపాయలు) గోమూత్రము వలన కోట్ల ఆదాయం. ఇదే గోమయం "మిథైన్" అనే వాయువు ఉత్పత్తి చేస్తుంది. దీనిని మనం మన వంటగదిలో వంటకి వాడుకోవచ్చును. మన ద్విచక్ర వాహానాలను, మన కార్లు కూడా ఈ వాయువును తో నడుపుకోవచ్చును. ఈ వాదన ధర్మాసనంలోని ఒక జడ్జీ నమ్మలేక పోయారు. అప్పుడు శ్రీ రాజీవ్ భాయి "మీరు అనుమతిస్తే, మీ కారుకు మిథైన్ గాస్ సిలిండర్ అమరుస్తాను. మీ కారు మీరే డ్రైవ్ చేసి మీరే పరీక్షించండి". అని తన వాదన పటిమ చూపించారు. ఆ న్యాయాధీశుడు అనుమతించి, తన కారును 3 నెలలు మిథైన్ వాయువుతో నడిపారు. తన కారుకు కిలో మీటరుకు 50నుండి 60 పైసల కంటే ఎక్కువ ఖర్చు కాకుండా చూచి ఆయన నివ్వెర పోయాడు. అంతకు ముందు ఆయన కిలోమీటరు డీజల్ కు 40 రూపాయలు ఖర్చు చేశారు. పైగా డీజల్ లాగా పొగ లేదు. శబ్ద, వాతావరణ కాలుష్యాలు అసలే లేవు. ఆ జడ్జీ సంతృప్తి చెందాడు. శ్రీ రాజీవ్ భాయి చెప్పినది వాస్తవమని ఒప్పుకున్నారు. రోజు వచ్చే 10 కిలోల గోవు పేడతో ఎంత మిథైన్ వాయువు తయారవుతుందో, అది 20 సంవత్సరాలలో ఎంత దేశానికి పొదుపు చేస్తుందో చెప్పి ధర్మాసనంకు తన గణాంకాలు సమర్పించారు. దేశంలో ఉన్న 17 కోట్ల గోవుల వలన దాదాపు 1 లక్ష 32 వేల కోట్ల ధనం పొదుపు అవుతుంది. మన రవాణా మొత్తం మిథైన్ ఆధారితమైతే, అరబ్ దేశాల నుండి మనము పెట్రోల్ గానీ, డీసెల్ గానీ, దిగుమతి చేసుకోనక్కర లేదు. మన విదేశీ మారక ద్రవ్యం ఖర్చు పెట్టనక్కర్లేదు. మన రూపాయి అంతర్జాతీయంగా బలపడుతుంది. ఇది గోవు వల్లనే సాధ్యం.ఈ వాదన విని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ఘాంతపోయి, శ్రీ రాజీవ్ భాయి ఇచ్చిన గణాంకాలు అన్నీ శ్రద్ధగా పరిశీలించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం శ్రీ రాజీవ్ భాయి చెప్పిన వాదనలో "సత్యాన్ని గ్రహించి, " గో సంరక్షణ" వలన దేశానికి ఆర్థికంగా, భారత దేశానికి ఆర్థికపుష్టి లభించగలదని అంగీకరించారు. సుప్రీంకోర్టు శ్రీ రాజీవ్ భాయి వాదనలను అంగీకరించే సరికి, గో హంతకుల తల బొప్పికట్టి, దిక్కుతోచలేదు. కేసు వారి చేతుల్లో నుండి జారిపోతోందని గ్రహించారు. ఎందుకంటే వారు గోవు రూ.7,000/- వేల కంటే ఆదాయం ఇవ్వదని అంతకు ముందే కోర్టుకు చెప్పారు. ఇప్పుడు శ్రీ రాజీవ్ భాయి, గోమాత కోట్ల రూపాయాలు ఆర్జించి పెడుతుంది అని ఋజువు చేశారు. అప్పుడు గోహంతకులు "గోమాసం తినడం ఇస్లాం మత పరమైన హక్కు" అనే వాదన లేవదీశారు. శ్రీ రాజీవ్ భాయి" అయితే, ఎంతమంది ఇస్లాం పాలకులు ఈ మత పరమైన హక్కును వాడుకున్నారు? ఈ మత పరమైన హక్కు చెప్పే ఇస్లాం గ్రంథాలు ఏమిటీ" అనే ప్రశ్నలు కోర్టు పరిశీలించాలి అని కోరారు.అప్పుడు సుప్రీంకోర్టు ఈ అంశాలు పరిశీలించడానికి ఒక విచారణ కమిటీ వేశారు. ఆ కమిటీ కి ఈ అంశాలను కూలంకషంగా పరిశీలించాలని ఆదేశించారు". ఇస్లాం పాలకులు, మతగ్రంథాలు గో మాంసం తినడంపై ఏమి చెప్పాయి ? ఆ హక్కనేది ఉన్నదో లేదో తేల్చి చెప్పమని ఈ కమిటీని ఆదేశించారు. ఈ కమిటీ చారిత్రాత్మక పత్రాలను శోధించి, తేల్చి చెప్పినది."ఇస్లాం పాలకులు ఎవరూ గోవధను సమర్ధించలేదు. నిజానికి కొంతమంది పాలకులు గోవధకు వ్యతిరేకంగా చట్టాలు కూడా చేశారు. వారిలో ప్రథముడు "బాబర్" ఆయన తన "బాబర్ నామా"లో గోవధ నేరమని, అలాంటి నేరం తను చనిపోయినా ఈ దేశంలో జరగకూడదు అని వ్రాసి, తను చేసిన చట్టం కొనసాగాలని పేర్కొన్నాడు. ఆయన సంతతి వారంతా, హుమాయున్ అదే చట్టం కొనసాగించారు. చివరకు హిందూ సంప్రదాయాలను క్రూరంగా అణచివేసిన ఔరంగజేబ్ కూడా ఈ గోవధని వ్యతిరేకిస్తూ, తన పూర్వీకులు చేసిన చట్టాన్ని కొనసాగించాడు. ఇక్కడ దక్షిణాపథంలో టిప్పుసుల్తాన్ తండ్రి, హైదర్ ఆలీ గోమాతను వధ చేసేవాడు కనపడితే "వాడి తలకాయ నరకమన్నాడు". చాలామంది ఈ శిక్షలో బలయ్యారు. టిప్పు సుల్తాన్ రాజు కాగానే, ఈ చట్టాన్ని కాస్త మార్చి, గోవధకు పాల్పడిన వారి" చేతులు నరకమన్నాడు". సుప్రీకోర్టు నియమించిన కమిటీ ఇలా తన రిపోర్ట్ సమర్పించగానే, శ్రీ రాజీవ్ భాయి, వాదనకు మరింత పుష్టి వచ్చింది. "గోవధ ఇస్లాం మత హక్కు అయితే, ఇస్లాం శిరసావాల్చి పాలించిన చక్రవర్తులు బాబర్, హుమాయున్, చివరకు ఔరంగజేబ్ గోవధ కు వ్యతిరేకంగా చట్టాలను చేసి, ఎలా కొనసాగించారు" అని సూటిగా ప్రశ్నించారు. తరువాత శ్రీ రాజీవ్ భాయి తన అత్యంత కీలక వాదన మొదలు పెట్టారు. సుప్రీకోర్టు అనుమతితో పవిత్ర ఖురాన్, హదీద్, మిగతా ఇస్లాం పవిత్ర గ్రంథాలు గోవధ గురించి ఏమి చెప్పాయో పరిశీలించమని కోరారు. ఏ ఇస్లాం గ్రంథము కూడా గోవధ ను సమర్ధించలేదు. సరికదా, హదీద్ లు, "గోవును రక్షించమని, అవి మిమ్మల్ని రక్షిస్తాయి" అని పేర్కొన్నాయి. మహమ్మద్ ప్రవక్త గోవు అమాయక ప్రాణి అని , పత్రివారు దానిపట్ల దయగలిగి ఉండాలని ప్రభోదించారు. మహమ్మద్ ప్రవక్త ప్రవచనములో " గోవును వధించిన వాడికి నరకంలో కూడా స్థానం లేదు " అని చెప్పారు. తన వాదనను ముగిస్తూ, శ్రీ రాజీవ్ భాయి, పవిత్ర ఖురాన్, మహమ్మద్ ప్రవక్త, హదీద్ లు, గోవధను వ్యతిరేకిస్తుంటే, గోవధ ఇస్లాం మతహక్కు ఎలా అవుతుంది. ఈ మాంసాహారులను, మక్కా, మదీనాలలో ఏదైనా పుస్తకంలో గోవధ చెయ్యమని ఉన్నదేమో చూడమని చెప్పండి. అలా ఉన్నదని నాకు తెలియదు. ముస్లిం మత పెద్దలకు తెలియదు." అని ముగించారు. గోహంతకులు మాన్పడిపోయారు. సుప్రీకోర్టు మాంసాహారులను, పదే పదే అడిగింది. వారు ఇస్లాంలో గోవధ చెయ్యమని చూపెట్టలేక పోయారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ అత్యంత కీలకమైన కేసులో 26 అక్టోబర్ 2005 న తన తీర్పును ప్రకటించింది.ఈ తీర్పును మీరు సుప్రీకోర్టు వెబ్సైటు లో చూడవచ్చును. తన 66 పేజీల తీర్పుతో సుప్రీంకోర్టు ఒక చరిత్ర సృష్టించింది తన తీర్పులో ఇలా పేర్కొంది. "గోవధ రాజ్యాంగ రీత్యా, మతపరంగా కూడా పాపం. ప్రతి పౌరుడు, ప్రభుత్వము, గోవును రక్షించడం రాజ్యాంగ ధర్మముగా భావించాలి. మనం మన రాజ్యాంగంలో, "రాజ్యాంగ ప్రకారం నడచుకుంటామని, మన జాతీయ పతాకాన్ని గౌరవిస్తామని, మన స్వాతంత్ర్య సమరయోధులను గౌరవిస్తామని, మన సారభౌమత్వాన్ని రక్షించుకుంటూ, మన ఐకమత్యాన్ని పాటిస్తూ, ఈ దేశ సమగ్రతను పటిష్టంగా చెయ్యాలని రాజ్యాంగం వ్రాసుకున్నాం. ఇప్పుడు దానిలో గోసంరక్షణ కూడా చేరింది." సుప్రీంకోర్టు తన తీర్పులో " 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అన్నీ గో సంరక్షణ చర్యలు చేపట్టాలి. దీనికి ప్రతి ముఖ్యమంత్రి, గవర్నర్, ముఖ్య కార్యదర్శి బాధ్యత వహించాలి" అని స్పష్టంగా పేర్కొన్నది. శ్రీ మంగళ్ పాండే గోసంరక్షణ కోసం గోవు కొవ్వుతో తయారు చేసిన తుపాకీగుండును నోటిలో పెట్టుకోవడం సహించక, ఒక బ్రిటీషు ఆఫీసర్ ను కాల్చి చంపాడు. ఈ ఘటన మన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి దారి తీసి, గో సంరక్షణ ప్రారంభమైంది. శ్రీ మంగళ్ పాండే చేసిన త్యాగాలను మరిస్తే, మనం కృతఘ్నులుగా మిగిలిపోతాం.గో సంరక్షణ ప్రతి భారతీయుని కర్తవ్యం. అది రాజ్యాంగబద్ధమైనది. ఎక్కడైనా ఈ తప్పు జరిగితే ఆ తప్పు అడ్డుకోవడం నేరం కాదు.వందే గోమాతరం! భారత జాతి యావత్తూ మాత "శ్రీలక్ష్మి "యే !!స్వస్తిజి

# ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆత్మీయ సమావేశం



రేపల్లె (జనం రిపోర్టర్ ):...కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ నేత ఎమ్మెల్సీ కేస్.లక్ష్మణరావు గెలుపుకోసం పనిచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజాసంఘాల నేతలు ఆత్మీయ సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది.లి ఈ సందర్భంగా రేపల్లె యూటీఎఫ్ ఆఫీసులో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూలి ప్రజల గొంతుకగా,ప్రజా ఉద్యమాలను బలపరుస్తు 2007 నుండి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక,కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు,రైతులు వివిద ప్రజ సంఘాలు సమస్యలు మీద శాసన మండలిలో నేను మరియు ఇతర పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు పని చేస్తున్నాము.ఇప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఉద్యమాలు,విద్యార్థి, యువజన,రైతు ప్రజ సమస్యలు వినిపించే గొంతిక పిడిఎఫ్ మాత్రమే కావున మీ అందరి సహకారంతో



శాసనమండలిలో మరో సారి గెలిచి ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం పునుకొంటనాని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న యూటీఎఫ్,సీఐటీయూ, రైతు,108, విద్యుత్, అంగన్వాడి,ఆశ, మెడికల్ హెల్త్ %వానూ%,భవన నిర్మాణ కార్మిక,రైస్ మిల్ , పెంక్షనర్స్,కార్మిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.వినయ్ కుమార్,జిల్లా కార్యదర్శి అడుగులు. శ్రీనివాసరావు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్.మణిలాల్, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.మజుందార్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ఝాన్సి,విద్యుత్ రంగం,108,%వానూ%, ఆశ,భవననిర్మాణం తదితర నాయకులు పి.ప్రేమ, గీత, బి.సురేష్,యూటీఎఫ్ నాయకులు ఏంవి.సుబ్రమణ్యం,వి.సుబ్బారావు, జి.శ్రీనువాసరావు, జి. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు...

# రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్ చెరువు (జనం రిపోర్టర్ ):పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ" డ్రైవర్ లుగ మొత్తం 21 మంది డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం ఏమి లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ డ్రైవర్ లకి గత సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్, మొత్తం మూడు నెలల, వేత్తనం 21మంది డ్రైవర్ కార్మికులకు మొత్తం 19,0000 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని అందర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్", రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి 21 మంది కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం 1900000/- లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ లు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంత్రి నారా లోకేష్ ఘనంగా జన్మదిన వేడుకలు



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ నాలో స్ఫూర్తి నింపిన నాయకుల్లో లోకేష్ ఒకరు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్ రాష్ట్ర అభివృద్ధిలో లోకేష్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కష్టాల్లో ఉన్న పార్టీని, నాయకులు, కార్యకర్తలకు యువగళం పాదయాత్రతో వెన్నంటే ఉన్న నాయకులు లోకేష్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు,జిల్లా ఎస్సీ సెల్, ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి, తెలుగు యువత, సాగు నీటి సంఘం అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## రంపచోడవరంలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



రాజవొమ్మంగి, రంపచోడవరం (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరంలో గురువారం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని రంపచోడవరం నియోజకవర్గంలో 693 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతుల సమక్షంలో చేరారు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు రంపచోడవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పార్టీ



శ్రేణులు అభిమానులు తదితరులు అధ్వర్యంలో కేక్ కట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ నారా లోకేష్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు ఆకర్షితులైయ్యారన్నారు నియోజకవర్గానికి అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఉండటంతో నియోజకవర్గంలోని పలు మండలాలైన రాజవొమ్మంగి,వై రామవరం,అడ్డతీగల,గంగవరం,దేవిపట్నం,రంపచోడవరం,మారేడుమిల్లి తదితర మండలాల నుంచి 693 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో వారిని తెదేపా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్,మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్,నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, కూటమి పార్టీల శ్రేణుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చినటువంటి వృద్ధులకు 1000 దుప్పట్లు, మహిళలకు 1000 చీరలు,వేడుకలకు వచ్చినటువంటి సుమారు 3000 మందికి భోజన సౌకర్యాన్ని కూడ కల్పించి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్,సలాది బాపిరాజు,అడబాల బాపిరాజు,గొల్లపూడి పెద్దిరాజు,కూటమి పార్టీల వివిధ మండలాల అద్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సామాన్య రైతు కుటుంబంలో జన్మించి !
## రాజకీయ నాయకుడిగా రాణిస్తున్న దాసరి వెంకటరావు !





పర్చూరు(జనం రిపోర్టర్ ):పర్చూరు ప్రాంతం ప్రజా పోరాటాల పురిటి గడ్డ. ఎందరో ప్రజా నాయకులను కన్న నేల. ఈ పచ్చని పాడి పంటల ప్రాంతంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన అసామాన్య నాయకుడు దాసరి వెంకట్రావు. తాను జన్మించిన నాటి నుండి కుటుంబ వారసత్వంగా ఈ ప్రాంత రాజకీయాలపై చక్కటి అవగాహన కలిగిన వ్యక్తి. తన మంచితనంతో పదిమందిని కూడగట్టడంలో ముందుంటాడు. అనేక సమస్యలపై ఈ ప్రాంత వాసులకు అనేక సూచనలిచ్చే యువకుడు దాసరి వెంకట్రావు ముఖ్యంగా రైతులన్నా, వ్యవసాయమన్నా ఎంతో ఇష్టం. ఇక ప్రజా సేవంటే చెప్పలేనంత మక్కువ. వైసీపీ స్థాపన నాటి నుండే తానే ఒక బలమైన కార్యకర్తగా మెలిగాడు. జననేత జగనన్న నడిచే మార్గంలో ప్రయానించాడు. జగనన్న పాదయాత్ర స్ఫూర్తితో ముందుకు కదిలాడు. యువ కెరటమై పదిమందిని కదిలించాడు. ఇప్పటికీ చైతన్యం చేస్తూనే వున్నాడు. పర్చూరు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గా అసామాన్య సేవలందించాడు. ప్రతి వైసీపీ కార్యకర్తకు అందుబాటులో వున్నాడు. పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నాడు. ప్రతీ విషయాన్ని సోషల్ మీడియా కేంద్రంగా మలిచాడు. పర్చూరు నియోజకవర్గంలో వైసిపీ జెండా ఎగురుతూనే వుండాలని తలచే బలమైన విశ్వాసం వున్న కాపు నాయకుడు దాసరి వెంకట్రావు నాయకులు ఎంతమంది మారినా, మారుతున్నా గానీ వైసిపీ జెండా, ఎజెండా పై నమ్మకంతో పని చేస్తూనే వున్నాడు. ఎవరైనా వైసిపి పార్టీ గురించి అడిగితే కడుపునిండేంతగా మాట్లాడతాడు. యేనాడూ ఏ పదవీ ఆశించకుండా తన జేబులోంచి తీసిన ప్రతి రూపాయిని వైసిపీ పార్టీ బాగుకోసం ఖర్చుపెట్టిన నిఖారస్సయిన మనిషి దాసరి వెంకట్రావు.



ఎప్పటికైనా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం పై వైసిపి జెండా ఎగరాలి అని తపించే దాసరి వెంకటరావుకు నియోజకవర్గంలో బలమైన అనుచరులు వున్నారు. క్యాడర్ వుంది. కాపులు తన వెంట నడుస్తారు. రైతులు, చిన్న సన్నకారు వ్యాపారులు కూడ దాసరి వెంకట్రావును ఆదరిస్తారు. పర్చూరు వైసిపీ నూతన వైసిపీ ఇంచార్జి గా నియమితులైన శ్రీ గాదె మధుసూదన రెడ్డి గారు పార్టీకోసం శ్రమిస్తున్న దాసరి వెంకట్రావు సేవలను పార్టీ పరంగా గుర్తించాలి. వెంకట్రావు వంటి వైసిపీ నాయకులు నియోజకవర్గంలో బలమైన పదవిలో ఉంటే పార్టీకి ఎంతో లాభదాయకం. ఇప్పటికైనా వైసిపీ అధిష్టానం ఆలోచించాలి. పార్టీ బలోపేతం కావాలంటే దాసరి వెంకట్రావు కు జిల్లా స్థాయి పదవి ఉండాలి. జిల్లాలో ఇటువంటి నాయకుడు కార్యకర్తలకు అండగా ఉండాలి. యువకులు, వైసిపీ నాయకులు, కార్యకర్తలు దాసరి వెంకట్రావు కు తగిన పార్టీ పదవి వుండాలని ఆశిస్తున్నారు. వైసిపీ అధిష్టానం ఆలోచించి తగిన నిర్ణయాన్ని త్వరగా ప్రకటించి వైసిపీ కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆశిద్దాము.

## పవిత్రమైన గర్భగుడిలో వీడియో షూట్..
## సింగర్ మధుప్రియపై హిందువుల ఆగ్రహం





వరంగల్ (జనం రిపోర్టర్ ):ప్రముఖ సింగర్ మధుప్రియ వివాదంలో చిక్కుతుంది. ఆమెపై హిందువులు, బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సింగర్ ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో షూటి చేయడం వివాదానికి దారి తీసింది. అది కూడా భక్తులు దర్శనానికి రాకుండా గుడి తలుపులు మూసేసి గర్భగుడిలో సాంగ్ షూటింగ్ జరపడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మధు ప్రియ తీరుపై పలువురు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గర్భగుడిలో సాంగ్ షూట్‌కు అనుమతి ఎవరు ఇచ్చారంటూ బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి
### లిస్టులో లేని ఇందిరమ్మ ఇల్లు
### రేషన్ కార్డుల లబ్ధిదారులు మళ్ళీ అప్లికేషన్ చేసుకోండి
### వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ సుధీర్..





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ (జనం రిపోర్టర్ ): తాండూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిగా ఇచ్చిన ఆర్గారంటీలను నరేష్ ఇస్తామని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే చొరవతో అందరికీ న్యాయం చేస్తాం కోటపల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మిప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అడిషనల్ కలెక్టర్ సుధీర్ అన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల లో భాగంగా గురువారం కోటపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు పరుస్తున్న



పథకాలన్నింటినీ అర్హులైన వారందరికీ అందిస్తామన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి మాట్లాడుతూ... ఇదివరకు రేషన్ కార్డుల గురించి ఆన్లైన్లో పెట్టుకున్న వారి పేర్లు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పేర్లు లిస్టులో లేనివారు దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే చోరువతో అందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య, కోటపల్లి తాసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ అధికారి గఫర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శివానందం, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దినేష్ కుమార్, మాజీ మత్స్యశాఖ కోటపల్లి అధ్యక్షులు నక్కల బందయ్య, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ చిత్ర శేఖర్, మాజీ ఉప సర్పంచ్ రియాజ్, వార్డు మెంబర్ ఉప్పరి రమేష్ ,చాకలి రమేష్, నాయకులు గ్రామస్తులు బండి నరసింహులు, ఉప్పరి చిన్న యాదయ్య, మల్ రెడ్డి, పెద్దెల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ శెట్టి కృష్ణ, ఇసముద్దీన్, సంకు బాలయ్య, గడ్డ కింది కిష్టయ్య, యాదయ్య, సత్తార్,శిరాజ్, హైమద్, అక్రమ్, అమీన్,అజీమ్, ఖురేషి తాహెర్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ, బియ్యం వితరణ
### పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, (జనం రిపోర్టర్ ): జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామానికి చెందిన మావురం సాయిలు అనారోగ్య కారణాల చేత ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా యాభై కేజీల బియ్యాన్ని అందించి, వారికి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల నాయకులు తొగరు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూరెల్ల గంగయ్య గౌడ్,నాయకులు బుర్ర మహేష్ గౌడ్, అరుకోలు నర్సయ్య, మావురం రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



నందలూరు(జనం రిపోర్టర్ ):జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్ ను, మలేరియా కు సంబంధించిన రికార్డ్స్ ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్, వైద్యులు, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ కార్తిక్ విశ్వనాథ్, సిహెచ్ఓ వెంకట నారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ స్వామిదాస్, జోనల్ ఆఫీస్ ఎమ్ పి హెచ్ ఓ నిత్య పూజయ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు
## విద్యార్థులకు అతిథి భోజనం



నందలూరు, (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం నాడు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లెలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అరవపల్లికి చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగి, సీనియర్ టిడిపి నాయకులు చామంచి పెంచలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు విందు భోజనాన్ని అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మట్టి బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రేవూరి వేణుగోపాల్, గంగనపల్లి శ్రీనివాసులు, తుంటి రమణయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరణ



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు అనుపల్లి పుల్లయ్య కుమారుడు వరప్రసాద్ గురువారం నాడు పరీక్ష సామాగ్రి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివితే ఎక్కువగా మార్కులు సాధించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. మాధవి లత తో పాటు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి, సుస్మిత, సుదర్శన్, రాజు, షఫీ, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి, లక్ష్యాన్ని సాధించండి.......
## విద్యార్థి జీవితంలో 10 వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం......
### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు,
### న్యాయవాది కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి.......



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి బీ (జనం రిపోర్టర్ ):విద్యార్థులు ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని, విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని బి ఆర్ ఎస్ వి నాయకులు న్యాయవాది కోమటిరెడ్డి




లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, మహాలింగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువులు తన సొంత ఖర్చుతో చదివిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎలాంటి పనులు చెప్పకుండా, బాగా చదువుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి, లెక్చరర్ ఫోరం అధ్యక్షులు వక్త తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, మాజీ ఎంపిటిసి భవాని యాదగిరి, గొల్ల మల్లేశం, సంజయ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, రంజిత్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, నరేష్, యూత్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com